ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**సోమవారం, డిసెంబరు 01, 2008**

**ఆరవ సమావేశము, సంపుటము VII నంబరు 1**

**సర్వధారి నామ సంవత్సర మార్గశిర శు. 4.**

**MONDAY, THE 1ST DECEMBER, 2008**

**SIXTH SESSION, VOLUME VII, NO.1**

**10 AGRAHAYAN, 1930 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,
PUBLIC GARDENS,
HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య<br>శ్రీ ఎం.వి.వి. సత్యానందం<br>శ్రీ పి. సీతారాములు<br>శ్రీ డి. నర్శింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి. సత్యనారాయణ<br>శ్రీ ఎ. రాంరెడ్డి<br>శ్రీ టి. రాంచందర్<br>శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ కె. జగన్నాధరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సాయి లక్ష్మి<br>శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక
## **సోమవారం, డిసెంబరు 01, 2008**

### విషయ సూచిక

1. సంతాప ప్రతిపాదనలు ః

విషయం: i) భారతదేశ మాజీ ప్రధానమంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ మృతి పట్ల సంతాప తీర్మానం.

ii) ముంబైలో తీవ్రవాదుల దాడిలో మరణించిన వ్యక్తుల మృతిపట్ల సంతాప తీర్మానం.

* * * * *

## THE ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL

### Monday, The 1st December, 2008

### ఆరవ సమావేశపు మొదటి రోజు

### సంతాప ప్రతిపాదనలు

### i) భారతదేశ మాజీ ప్రదానమంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ మృతి పట్ల సంతాప తీర్మానం.

(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైంది. మిస్టర్ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు. సభా కార్య క్రమం జాతీయ గీతంతో ప్రారంభమైంది.)

శ్రీ కె. రోశయ్య (ఆర్థిక శాఖ మంత్రి): అధ్యక్షా, తమరి అనుమతితో రెండు బాధాకరమైన సంతాప తీర్మా నాలను ప్రతిపాదిస్తాను. మొట్ట మొదటగా, వి.పి.సింగ్, మాజీ ప్రధాన మంత్రి గారు ఇటీవలే మనకు దూరమైన విషయం మనందరికి తెలుసు. ఈ దేశంలో వారు అనేకమైన బాధ్యతలను నిర్వర్తించారు. మన దేశంలోనే అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తర్ ప్రదేశ్‌కి ముఖ్యమంత్రిగా పనిచేశారు. కేంద్ర ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా ఎన్నో బాధ్యతలను నిర్వహించారు. ఆయన 2.12.1989 నుండి 10.11.1990 వరకు ప్రధానమంత్రిగా కొద్ది కాలం మాత్రమే పనిచే సినా, దేశ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేశారు. 'మండల్ కమీషన్'ని ఏర్పాటు చేసి, దేశంలోని సామాజిక స్ఫూర్తి, సామాజిక న్యాయాన్ని కాపాడుతూ, ప్రజా హితం కోసం పనిచేసిన వ్యక్తి ఆయన అని తెలియజేస్తున్నాను. వారు మహారాజ వంశంలో జన్మించారు. అయినా, ఆయన కొనసాగించిన జీవితం అత్యంత సాదాగా ఉంది. సామాన్య ప్రజల దృక్పథాన్ని, వేష భాషలను ప్రతిబింబించే విధంగా ఉంది. ఆయన మనస్సులో మహారాజు అన్న భావన కలుగ కుండా దేశ ప్రజలకు సేవ చేసిన మహనీయుడు ఆయన అని తెలియజేస్తున్నాను. 1957వ సంవత్స రంలో భూదాన ఉద్యమంతో ఆయన రాజకీయ ప్రస్తానాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీలో చేరి, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదిగి, ఉన్నత స్థానాన్ని అధిరోహించారు. మంచి పార్లమెంటేరియన్‌గా పేరు తెచ్చుకొన్నారు. శ్రీమతి ఇందిరాగాంధీ గారి ఆశీర్వాదంతో 1980 నుండి 1982వ సంవత్సరం వరకు యు.పి. ముఖ్యమంత్రిగా పనిచేశారు. బడుగు వర్గాల మన్ననలను ముఖ్యమంత్రిగా ఆయన పొందడాన్ని గమనించాలి. కేంద్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా బాధ్యతలను నిర్వహించారు. ఏ బాధ్యతలను చేపట్టినా, నిజా యితీ పరుడని, మంచి పరిపాలనా దక్షుడని పేరు తెచ్చుకొన్న గొప్ప నాయకుడు ఆయన అని తెలియజేస్తున్నాను. ఆయన దేశానికి అందించిన సేవలు మరువలేము. అంతరాత్మ ప్రభోధంతో ఆద్యంతమూ జీవించిన అరుదైన రాజ కీయనాయకుడు వి.పి. సింగ్ అని తెలియజేస్తున్నాను. కొన్ని విలువలకు కట్టుబడి నిజాయితీనే ప్రజాజీవితంలో పెట్టుబడిగా నమ్మి జీవించిన ఆయన రాజకీయ జీవితం ధన్యమైంది. నేటి రాజకీయ వేత్తలకు ఒక గుణపాఠం కావా లని కోరుతున్నాను.

శ్రీ వి.పి. సింగ్ గార్కి పెయింటింగ్, ఫొటోగ్రఫి, కవిత్వాలు వ్రాయడం వంటి హాబీలు ఉన్నాయి. నైతికంగా వారి శక్తి, స్ఫూర్తి చిరస్మరణీయం. ప్రధానిగా 'లోక్‌పాల్ వ్యవస్థ'ను ఏర్పాటు చేయడం, ఎన్నికల సంస్కరణల కోసం కృషి చేయడం సర్వత్రా అన్ని వర్గాల ప్రజల నుండి ప్రసంశలు పొందారు. వెనుకబడిన వర్గాల వారికి జాతీయ స్థాయిలో తొలిసారిగా ప్రాధాన్యత ఇచ్చిన నేతగా పేరుపొంది, పలు రాష్ట్ర రాజకీయాల్లో బి.సి.ల ప్రాధాన్యతకు కారకు డైయ్యారు. ఇటీవల వెనుకబడిన వర్గాల వారిలో చాలా చైతన్యం వచ్చింది. బి.సి.ల నిమిత్తం మొట్టమొదటిగా పని

చేసిన వారిలో వి.పి. సింగ్ గారు ఒకరు. శ్రీ వి.పి. సింగ్ గారు చాలా కాలం అనారోగ్యంతో బాధ పడ్డారు. అనారోగ్యాన్ని కూడా లక్ష్య పెట్టకుండా, ఆశాయాల సాధనకోసం చేసే కృషి లో మొక్కవోని విధంగా పనిచేశారు. 'జాతస్య మరణం ధృవం' అని మనందరికి తెలుసు. పుట్టిన వారు గిట్టక తప్పదు. వారిని కోల్పోవడం ఈ దేశంలోని ప్రజలందరికి భాధాకరమైన సంఘటన. వారి మరణం పట్ల ఈ సభ సంతాపాన్ని తెలియజేయాలని కోరుతున్నాను. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు శక్తిని, ధైర్యాన్ని ఇచ్చి భవిష్యత్తులో వారి ఆశయాల కృషి కోసం వారు ముందుండేట్లు ఆశీర్వదించాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, వి.పి. సింగ్ గారు ఈ దేశ రాజకీయ చరిత్రలో ఒక అరుదైన వ్యక్తి. వారి మరణానికి సంతాప సూచకంగా ప్రభుత్వం తరఫున ఆర్థిక శాఖ మంత్రి శ్రీ రోశయ్య గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని మా తెలుగుదేశం పార్టీ తరఫున బలపరుస్తున్నాను. వారి గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. వారు రాజకీయనాయకుడే కాకుండా, మంచి కవి. ఆయన 'ఏక్ తుక్డా ధర్తీ, ఏక్ తుక్డా ఆస్మాన్' అనే పేరుతో మొట్ట మొదటగా పద్య సంకలనాన్ని ప్రచురణ చేశారు. మొదటి నుండి వారికి పెయింటింగ్స్‌లో ప్రావీణ్యం ఉన్నప్పటికీ, రాజకీయ కారణాల వల్ల దాన్ని కొనసాగించలేక పోయారు. వారికి క్యాన్సర్ వచ్చిన తరువాత, రాజకీయాల నుండి తప్పుకొని, వారు తిరిగి పెయింటింగ్స్ వేసే ప్రవృత్తిని కొనసాగించారు. ఎన్నో ఎగ్జిబిషన్స్‌ని ఏర్పాటు చేసి ప్రజలకు వారి పెయింటింగ్ చూపించారు. ఎవరికైతే సాంస్కృతికపరమైన అభిరుచులు ఉంటాయో, వారికి మానవతా దృక్పథం ఉంటుందనడానికి ఉదాహరణ శ్రీ వి.పి. సింగ్ గారు. రోశయ్య గారు చెప్పినట్లు వారు భూదానోద్యమంలో 1957లో పాల్గొన్నారు. వారు ఎవరి తాలుకా భూములనో సేకరించడం కంటే, స్వయంగా వారి స్వగ్రామంలో తనకు ఉన్న ఫారమ్ హౌజ్‌నే మొట్ట మొదటి సారిగా ఉద్యమానికి దానం చేసిన పిమ్మటే ఆ యజ్ఞాన్ని కొనసాగించారని తెలియజేస్తున్నాను. ఎమ్.ఎల్.ఏ.గా స్థానిక సంస్థల ప్రతినిధిగా జవహర్‌లాల్ నెహ్రూ కాలం నుండి, ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వరకు అనేక పదవులను నిర్వహించడం జరిగింది. వాణిజ్య శాఖ ఉప మంత్రిగా, ఆర్థిక మంత్రిగా, డిఫెన్స్ మంత్రిగా, ముఖ్యమంత్రిగా వివిధ పదవులు నిర్వహించారు.

ఉ. 10.10

అదే విధంగా రాజీవ్ గాంధీ పరిపాలనలో వున్నపుడు తనకు వున్న అభిప్రాయాలకు ఎక్కడా రాజీ పడేవారు కాదు. వారు ఆ విధంగా రాజీ పడకుండా పారిశ్రామిక సముదాయాలపై దాడులు నిర్వహించాలన్న ఆ నాటి ప్రభుత్వ నిర్ణయాన్ని ఆయన వ్యతిరేకించారు. అలాగే ఎన్.ఆర్.ఐ.ల తాలూకు ఎకౌంట్సు పై దర్యాప్తు జరిపించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని కూడా వారు వ్యతిరేకించారు. అంతేగాకుండా, ఫెయిర్ ఫాక్స్ అనేటువంటి అమెరికా డిటెక్టివ్ ఏజెన్సీని వాడుకోవడానికి ఆ నాడు ప్రభుత్వం నిర్ణయిస్తే దానిని కూడా ఆర్థిక శాఖా మంత్రిగా వారు అంగీకరించలేదు. తర్వాత బో ఫోర్సు తాలూకు ఇష్యూ వచ్చినప్పటికీ వారు దానిని కూడా విభేదించడం జరిగింది.

ఈ విధంగా 1987 కాంగ్రెసు పార్టీని విడచిపెట్టి, గౌరవనీయులు ఎన్.టి. రామారావు గారి అధ్యక్షతన, తాను కన్వీనరుగా నేషనల్ ఫ్రంట్ ను ఏర్పాటు చేసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కేంద్రంలో మొదటి కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని జయప్రకాష్ గారు ఏర్పాటు చేయగా, వి.పి. సింగ్ గారు ఎన్.టి. రామారావు గారి అధ్యక్షతన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అంటే, కాంగ్రెసేతర రెండవ ప్రభుత్వంగా అ నాడు వారు ఏర్పాటు చేయడం జరిగింది. నిజానికి దానిని మనం మొదటి సంకీర్ణ ప్రభుత్వంగా చెప్పుకోవచ్చు. వి.పి. సింగ్ గారు ప్రధాన మంత్రిగా 11 నెలలు మాత్రమే వున్నప్పటికీ , వారు తన భావాలను స్పష్టంగా అక్కడ వ్యక్తం చేయడం, ఆమోదింప జేయడం జరిగింది.

బి.సి.లపై, దళితులపై వారికి వున్న ప్రేమతో వారు మండల కమీషన్ నివేదికను ఆమోదింపజేసి 27 శాతం ఓ.బి.సిలకు రిజర్వేషను కల్పించారు. ఆ విధంగా బి.సి. లకు రిజర్వేషను కల్పించిన ఘనత వి.పి. సింగ్ గారికి దక్కింది. తర్వాత వారు అదే కారణాల వల్లగానీయండి, ఇతర కారణాల వల్లకానీయండి, అద్వానీ గారు బీహారులో రథయాత్ర చేస్తున్న సందర్భంలో, కమ్యూనిస్టులు, బి.జె.పి వారి సపోర్టుతో ప్రభుత్వాలు నడుపబడుతున్నప్పటికీ కూడా వారు రాజీపడకుండా రథయాత్రను ఆపుచేయించడానికి ఆయన నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ కారణం చేతనే బి.జె.పి. వారు మద్దతును ఉపసంహరించుకోవడం జరిగింది. తన పదవి పోతుందని తెలిసినప్పటికీ కూడా ఆయన ఎక్కడా తన తాలూకు విధానాలను మార్చుకోలేదు. వారు తన విధానాలనే కొనసాగించడం జరిగింది.

తర్వాత గుజరాల్ గారు ప్రధాన మంత్రిగా అయ్యే ముందు, వి.పి. సింగ్ గారిని ప్రధానమంత్రిగా చేయవలసిందిగా ఆఫర్ ఇచ్చినప్పటికీ కూడా వారు ప్రధానిగా కావడానికి ముందుకు రావడం జరగలేదు. ప్రధాన మంత్రిగా వున్నప్పుడు మొట్టమొదటిగా ఒక ముస్లిం నాయకుడు ముఫ్తి మహమ్మద్ సయ్యద్ గారిని హోం మంత్రిగా చేయడం అన్న ఘనత కూడా వారికే దక్కింది.

అదే విధంగా కేంద్ర మంత్రుల తాలూకు ఆస్తులను ప్రకటించాలి అన్న నిర్ణయాన్ని తీసుకున్నటువంటి మొదటి ప్రధాని వి.పి. సింగ్ గారే. అవినీతి పాతుకుపోయిన సమయంలో తప్పనిసరిగా లోక్‌పాల్ వ్యవస్థను పెట్టాలని, ఆ వ్యవస్థ పరిధిలోకి ప్రధాన మంత్రి కూడా రావాలన్న నిర్ణయాన్ని కూడా వారు ఆ నాడు తీసుకోవడం జరిగింది.

తర్వాత ఎన్నికల సంస్కరణలకు సంబంధించి మనం చర్చించాలి. ఈ నాటికి కూడా ఎన్నికల సంస్కరణలలో కొరత వుంది. కాబట్టి, ఎన్నికల సంస్కరణల గురించి మనందరం చర్చిస్తే బాగుంటుంది. అలా చర్చించాలని ఆ విషయంలో అధ్యక్షుల వారికి నేను ఒక నోటీసు కూడా ఇవ్వడం జరిగింది. ఈ రోజు డబ్బు దాని ప్రభావం, అవన్నీ కూడా ఇందులో వున్నాయి. కాబట్టి, మనం వాటిపై తగినటువంటి చర్చ జరిపి, తగినటువంటి సూచనలు ఎన్నికల కమిషన్‌కు ఇస్తే బాగుంటుందన్న భావనతో నేను ఒక నోటీసును తయారు చేయడం ఛైర్మన్ గారికి ఇవ్వడం జరిగింది. ఆ నాడు ఎన్నికల సంస్కరణలను ప్రవేశపెట్టడం కోసం న్యాయ శాఖా మంత్రి దినేష్ బోసు గారి అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టు 5 నెలలలో ఇవ్వడం జరిగింది. దురదృష్టవశాత్తు దానిని అమలు జరపలేకపోయారు. తర్వాత కూడా దానిని కంటిన్యూ చేసే అవకాశం మనకు కలగలేదు.

తర్వాత కూడా బ్లాక్ మనీని అరికట్టడానికి అనేక విధాలుగా ప్రయత్నాలు చేయడం జరిగింది. వి.పి. సింగ్ గారు అతి తక్కువ కాలం ప్రధాన మంత్రిగా చేసినప్పటికీ కూడా అనేక విధాలుగా ఆదర్శ ప్రాయమైన నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. అందులో వారు వెనుకంజ వేయలేదు. ఆయన లేనటువంటి లోటు రాజకీయ రంగానికి, భారత దేశానికి చాలా ఎక్కువని నేను తెలియజేస్తున్నాను. వారి మరణానికి ఈ సభలో సంతాపాన్ని మా తెలుగు దేశం పార్టీ తరఫున సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాను.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, పెద్దలు రోశయ్య గారు, మన మాజీ ప్రధాని వి.పి. సింగ్ గారి మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ఈ సభలో ప్రవేశపెట్టారు. దానిని నేను బలపరుస్తున్నాను. ఈ సందర్భంగా వారిని గురించి నేను రెండు మూడు మాటలు నాకు తెలిసినవి మనవి చేయాలి. విశ్వ నాథ్ ప్రతాప్ సింగ్ గారు విలువలకు కట్టుబడేటువంటి మనిషి. ఆయన జీవితం గురించి, ఆయన త్యాగాల గురించి చెప్పారు. నిజంగా వివాదాస్పదమైనా సరే ధైర్యంతో మండల కమిషన్ రిపోర్టులను బయటకు తీసి , అమలు జరపడానికి పూనుకుని, దేశంలో పెద్ద అల్లకల్లోలం వచ్చినా సరే దానికోసం నిలబడిన వ్యక్తి ఆయన. ఆయన వివిధ బాధ్యతలను వారు యు.పి.లో గాని, కేంద్రంలో గాని నిర్వర్తించారు. ప్రధాన మంత్రి పదవిని చేపట్టడంలో వారు మెజారిటీ వచ్చి చేపట్టలేదు. ఒకవైపు వామ పక్షాలు, మరొక వైపు బి.జె.పి కూడా సభలో బయట నుంచి వుండి బలపరచడానికి నిర్ధారణ చేసిన సందర్భంలో ఆయన అధికారంలోకి వచ్చారు. ఆయన అధికారం పోగొట్టుకున్న పద్ధతి కూడా మనందరికీ తెలుసు. అద్వానీ గారి రథయాత్రను ఆపి వేయడం వల్ల , తాను బలపరుస్తానన్న ప్రభుత్వం నుండి వైదొలగడానికి వారు ఇష్టపడ్డారు. గతంలో ఏ కాంగ్రెస్ అయితే అధికారంలో వుండేదో, ఆ కాంగ్రెసు మరియు అద్వానీ గారూ కలసి మళ్లీ ప్రభుత్వాన్ని కూల్చారు. వివాదాస్పదమైన చరిత్ర ఇది. కమ్యూనిస్టులు, బిజెపి వారు కలసి ముందు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ఆయన దురదృష్టం ఏమిటో ఆయన విలువలకు కట్టుబడి వుండి , రాజీపడని విధానం వల్ల ఆనాడు ఆ ప్రభుత్వంలో రాజీపడలేదు. వారు రథయాత్రను అడ్డుకున్నందుకు ఆ పనిష్మెంటును కూడా వారు అనుభవించారు. దీర్ఘకాలిక రాజకీయ జీవితంలో వారు అనారోగ్యంగా వున్నా సరే, తన మానసిక స్థితిని దేశ ప్రజలకు వినియోగించడానికి చివరిదాకా కృషి చేశారు.

విలువలకు కట్టుబడి, కాంగ్రెసు పార్టీ నుంచి రాజీనామా చేసిన తర్వాత, కాంగ్రెసు పార్టీకి, పదవికి ఆయన రాజీనామా చేశారు. మళ్లీ అదే నియోజక వర్గం నుంచి ఆయన ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలిచిన ఘటన వుంది. ఇవ్వాళా రేపూ పదవికి రాజీనామా చేసినా, పార్టీలో అక్కడే వుంటున్నారు. పదవులను పొడిగించుకోవడానికి ప్రయత్నించే రోజులు ఇవి. వాటిని మనం పార్లమెంటులోగానీ, ఇక్కడ గానీ చూస్తున్నాం . వారు మండల కమిషన్ రిపోర్టును బయటకు తీసిన తర్వాత ఆయన దానిని వారు ఒక మహా యజ్ఞంగా స్వీకరించారు. అనేక వైపుల నుంచి దాడులు వచ్చినా, అది వివాదాస్పదమైనా వారు బడుగు బలహీన వర్గాల వారికి న్యాయం జరగాలని , దానిని అమలు చేయాలని చూశారు.

ఏ ప్రచారానికి ఒప్పుకోలేదు. తనదైన శైలిలో జీవితం గడపడం జరిగింది. వారు మరొకసారి తనకు ప్రధాన మంత్రి అవడానికి అవకాశం వచ్చినా, వారిని ప్రధానిగా వుండమని అడిగినా కూడా, నా ఆరోగ్యం సహకరించదు, నేను భారత దేశానికి న్యాయం చేయలేను అని 1986 లో రిజెక్టు చేసిన మహానుభావుడు. వారు ఏ ఇతర పార్టీ వారు పరిపాలించినా సహకరిస్తానని చెప్పారు. తన సిద్ధాంతాలకు అనుగుణంగా నిజాయతీగా సలహాలు యివ్వడానికి చివరిదాకా ప్రయత్నం చేశారు. అందువల్ల మనం ఏ పార్టీ వారం అయినా, ఏ విధానాన్ని అనుసరించినా సరే విలువలకు కట్టుబడి భారత దేశ చారిత్రక గమనాన్ని ముందుకు నడపడానికి ప్రయత్నం చేశారు. అటువంటి ప్రధాన మంత్రిగా విశ్వనాథ ప్రతాప్ సింగ్ గారు ముద్ర వేసుకున్నారు. కాబట్టి వారు చనిపోయినా కూడా జీవించినట్లే భావించాలి. కొంత మంది జీవించి వున్నా చనిపోయినట్లే, మరి కొంత మంది చనిపోయినా జీవించినట్లే వుంటుంది. అటువంటి కోవకు చెందిన విశ్వనాథ ప్రతాప్ సింగ్ గారి మరణానికి మా పార్టీ తరపున సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, దురదృష్టవశాత్తూ ముంబాయి ఘటనల మరుగున ఒక మహానుభావుడి

భావుడు చనిపోతే వారిని దేశం పెద్దగా గుర్తు పెట్టుకోకుండా కాలగమునంలో పంపించవలసిన పరిస్థితి వచ్చింది. నిజంగా ఒక మహానుభావుడు, దేశ ప్రధాని దివంగతుడైతే దేశ వ్యాప్తంగా సకల సత్కారాలూ, సకల మర్యాదలతో పంపించవలసిన దానిలో వెనుకబడి వున్నాము. దురదృష్టవశాత్తూ బొంబాయిలో జరిగిన ఘటన అటువంటి లాంఛనాలతో వారిని పంపించడంలో మరుగున పడవేయడం జరిగింది.

ఉ. 10.20

అయినా పేరు గురించి జీవితకాలంలో వారు ప్రయత్నం చేయలేదు. మనం ఆయన గురించి ఏమి చెప్పుకున్నప్పటికీ కూడా అనేక అంశాలు తనివితీరకుండా పదేపదే చెప్పుకున్నా కూడా పరిష్కారమయ్యేవి కావు. ఈ సమాజం, చరిత్ర ఈ ఘటనాఘటన పరంపరలో, రాపిడిలో అనివార్యంగా ఆయన యొక్క అభిప్రాయాలు, ప్రజల అభిప్రాయాలుగా ముందుకుపోతాయి. మీలాంటి వాళ్లంతా కూడా అటువంటి విలువల కోసం కట్టుపడినవారు, అందుకని తమరి ద్వారా ప్రభుత్వం తరుపున గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.రోశయ్యగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, వారికి మరొక్కమారు జోహార్లు అర్పిస్తూ, సెలవుతీసుకుంటున్నాను, జైహింద్.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, ఈరోజు మాజీ ప్రధాన మంత్రి శ్రీ.వి.పి.సింగ్ గారి మరణానికి సంబంధించిన సంతాపాన్ని మంత్రివర్యులు పెద్దలు శ్రీ కె.రోశయ్య గారు ప్రవేశపెట్టారు. ఆ తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. శ్రీ వి.పి.సింగ్ గారు తన 77వ ఏట తీవ్రమైన అనారోగ్యంతో మరణించడం అనేది బాధకరమైన విషయం. ముఖ్యంగా ఇప్పుడున్నటువంటి సందర్భంలో, ఈ మతోన్మాధం, ఉగ్రవాదుల యొక్క దాడులు, ఇవి తీవ్రతరమవుతున్న సందర్భాల్లో, లౌకిక విలువలకు, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడిన ఒక గొప్ప నాయకుడు మన నుంచి దూరంకావడం చాలా బాధాకరమైన విషయం. ఇట్లాంటి సందర్భంలో అట్లాంటి అనుభవం కలిగిన నాయకులు ఉంటే, ఈ దేశానికి దిశానిర్దేశాలు ఇవ్వడానికి ఉపయోగపడేది. అట్లాంటి మహానాయకుడు లేనిలోటు చాలా తీరనిలోటుగానే నేను భావిస్తున్నాను. అదేవిధంగా, శ్రీ వి.పి.సింగ్‌గారు, ఏ పని చేసినా, ఏ బాధ్యతలు అప్పగించినా, ఆ బాధ్యతలకు వన్నెతెచ్చినటువంటి నాయకులు. ఎన్నాళ్లు పదవిలో ఉన్నారనేది కాదు, పదవిలో ఉన్న కొద్ది రోజులైనా, ఈ దేశం తరతరాలు గుర్తించేవిధమైనటువంటి చర్యలను చేపట్టడమనేది జరిగింది. వారు శాసన సభ సభ్యులుగా, పార్లమెంటు సభ్యులుగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా, అదేవిధంగా కేంద్రంలో ఆర్థిక శాఖ, వాణిజ్యం, రక్షణ శాఖ వంటి ముఖ్యమైన బాధ్యతాయుతమైన మంత్రి పదవులను నిర్వహించారు.

అయితే, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ఆ రాష్ట్రంలో బందిపోటు దొంగల యొక్క దాడులలో వారి తమ్ముడు కూడా చనిపోయాడు. ఆ సందర్భంలో ఉత్తరప్రదేశ్‌లో ఉన్న బంధిపోటు చర్యలను నివారించలేను, నివారించలేకపోతున్నాననే ఉద్దేశంతో, ఆయన ముఖ్యమంత్రి పదవికే రాజీనామాచేసిననటువంటి మహానాయకుడు. నైతిక విలువలకు కట్టుబడిన నాయకుడు. ఆ విధంగా వారు ప్రపంచ ప్రజల, దేశ ప్రజల యొక్క మన్ననలను చూరగొన్న నాయకుడిగా మనందరం గుర్తుంచుకోవలసిన అవసరం ఉన్నది. కేంద్రంలో ఆర్థిక, వాణిజ్య శాఖా మంత్రిగా ఉన్నప్పుడు పన్నుల ఎగవేతదారులపైన కొరడా ఝుళిపించడంచేసి తప్పులు చేసిన వాళ్లకు దడపుట్టించేవిధంగా వ్యవహరించిన నాయకుడు. ఆయన రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు మొత్తం దేశవ్యాప్తంగా బోఫోర్స్ కుంభకోణం గురించి జరిగిన పెద్ద చర్చ మనందరికీ తెలుసు. రక్షణ శాఖలో జరుగుతున్న అవినీతికి వ్యతిరేకంగా, రాజీవ్ గాంధీ గారి మంత్రివర్గంలో ఉండి, వారితో చనువుగా ఉండి, అక్కడ జరుగుతున్న అవినీతికి వ్యతిరేకంగా ప్రజల దగ్గరకు వచ్చి, ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని, ముఖ్యంగా కుంభకోణాలకు సంబంధించిన అవినీతిని బయటపెట్టారు. బయటపెట్టడమే కాదు, ఆ అవినీతికి వ్యతిరేకంగా, పెద్ద ఉద్యమాన్ని ఈ దేశంలో

నిర్వహించడం అనేది జరిగింది. ఆ విధంగా నేషనల్ ఫ్రంట్ ఆవిర్భావం, దానికి బాధ్యత వహించడం, ప్రధాన మంత్రిగా బాధ్యతలు తీసుకోవడం జరిగింది. అది దేశంలో చాలా కీలకమైనటువంటి సందర్భం, అటువంటి కీలకమైన సందర్భంలో, ప్రధానమంత్రి బాధ్యతలు నిర్వహించినప్పుడు కూడా అనేక చిక్కులు వారికి వచ్చాయి. అందులో ప్రధానమైనది మండలి కమీషన్ రిపోర్ట్. మండలి కమీషన్ రిపోర్ట్‌ను ధైర్యంగా అమలుచేసిన మహా నాయకుడు, అంతకుముందు ఆ రిపోర్టు బూజుపట్టి దులపలేని పరిస్థితిలో ఉంటే, అట్లాటి రిపోర్ట్‌ను బయటకు తీసి, ధైర్యంగా అమలుచేసిన ఒక గొప్పనాయకుడు. అందుకనే బలహీన వర్గాలలో చిరస్థాయిగా ఆయన పేరు, ఆయన చేసినటువంటి పని ఉంటాయని నేను భావిస్తున్నాను.

అదేవిధంగా, ఆసందర్భంలో రథ యాత్ర జరిగింది. బిజేపీ ఇతర కొన్ని శక్తులు మండలి కమీషన్ రిపోర్ట్‌కు వ్యతిరేకంగా కొన్ని అగ్రకులాలను రెచ్చగొట్టి, దేశవ్యాప్తమైన గందరగోళాన్ని సృష్టించడమనేది జరిగింది. దానికి కూడా వెరవకుండా, బిజేపి తమ మద్దతును ఉపసంహరించుకుంటామన్నా వెరవకుండా, ఆ మండలి కమీషన్ రిపోర్ట్‌ను అమలుచేయడమే కాదు, బీహార్‌లో రథ యాత్రను అడ్డుకోవడం, అధ్వానిని అరెస్ట్ చేయడం, తద్వారా, ప్రధాన మంత్రిగా వారి ప్రభుత్వమే పడిపోయే విధంగా వ్యవహరించిన తీరు మనందరికీ తెలుసు. అటువంటి తీవ్రమైన సంక్షోభ సమయంలో కూడా తాను నమ్మిన సిద్ధాంతాల కోసం, విలువల కోసం కట్టుబడినటువింటి ఒక గొప్పనాయకుడు. అటువంటి గొప్ప నాయకుడు ఈ సందర్భంలో లేకపోవడం, చాలా బాధాకరమైన విషయం. ఏమైనా లౌకిక ప్రజాస్వామ్యక శక్తులకి ఆయన మరణం తీరిని లోటుగా నేను భావిస్తున్నాను. అందుకనే, ఆయనకు నివాళులర్పించాలంటే, ఇప్పుడున్న వ్యవస్థలో, ఇప్పుడున్న పరిస్థితులలో, మతోన్మాధం, ఉగ్రవాదం లౌకిక విలువలకు కట్టుబడి, ఆయన చూపించిన మార్గంలో మనమందరం పయనించడంద్వారానే నిజమైన నివాళులను ఆయనకు అర్పించిన వాళ్లమవుతామని, ఆ విధంగా మనందరం వ్యవహరించాలని కోరుతూ, పెద్దలు గౌరవనీయులు శ్రీ కె.రోశయ్యగారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ, సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, శ్రీ వి.పి.సింగ్ గారి మరణానికి ప్రభుత్వం తరపున గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.రోశయ్య గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మా పిడిఎఫ్ తరపున మేము బలపరుస్తున్నాము. శ్రీ వి.పి.సింగ్ గారి జీవితాన్ని గురించి, వారి చర్యలను గురించి నాకంటే ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు అనేక విషయాలు చెప్పారు. వాటిల్లో కీలకంగా మనం గుర్తుపెట్టుకోవాల్సిన అంశాలు రెండు ఉన్నాయి. ఒకటి, బోఫోర్స్ కుంభకోణం. ఈరోజు మనం చూస్తున్న, వెలుగులోకి వస్తున్న కుంభకోణాలతో పోలిస్తే అత్యంత చిన్న కుంభకోణం బోఫోర్స్ కుంభకోణం. కాని దానిని కూడా సహించకుండా, ఆయన దానికి వ్యతిరేకంగా పెద్ద పోరాటాన్ని నిర్వహించినటువింటి వ్యక్తి, మహా నాయకుడు. అలాగే రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఆరోజు మండల్ కమీషన్ సిఫార్సులు ఈ దేశంలో అమలు జరపడానికి ప్రయత్నం చేస్తే, రిజర్వేషన్ వ్యతిరేక శక్తులు పెద్ద అల్లకల్లోలం సృష్టించాయి. అదే శక్తులు ఈరోజు ధైర్యంగా రిజర్వేషన్లను బిసిలకు, ముస్లీంలకు, మైనారిటీలకు ఇవ్వడానికి ముందుకువస్తే, ఎక్కడా యాంటీ రిజర్వేషన్ ఉధ్యమాలు జరగడం లేదనే విషయాన్ని మనం దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఇటువంటి సంస్కరణలకు కీలకమైన వ్యక్తి శ్రీ వి.పి.సింగ్ గారు అని తెలుస్తుంది. వారు చూపించిన బాట తరువాత ప్రజలకు నచ్చింది. అందుకనే ఈరోజు అందరికీ కూడా అవసరమైన రిజర్వేషన్లు రావడానికి మార్గం ఏర్పడింది. అటువంటి మహనీయుడికి కేవలం మనం మాటలతో సంతాపం చెప్పినందువల్ల ఉపయోగం లేదు. వారి జీవిత చరిత్రను, పాఠ్యాంశాలుగా చేసి పుస్తకాల ద్వారా, భావితరాల విద్యార్థులకు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈరోజు ముఖ్యంగా మరీ విలువలు పడిపోతున్న ఈరోజుల్లో, మన విద్యార్థులు చదివే పుస్తకాలలో ఎక్కడా కూడా జాతీయ నాయకుల యొక్క చరిత్రలు మనకు కనిపించడం లేదు. అందువల్ల స్వాతంత్ర్యం కోసం,

విలువల కోసం పోరాడిన నాయకుల యొక్క జీవిత చరిత్రలను సంక్షిప్తంగానైనా సరే, 1 వ తరగతి నుంచి కాకపోయినా 5వ తరగతి నుంచైనా సరే, పిల్లలకు నేర్పించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ, శ్రీ వి.పి.సింగ్ గారి కుటుంబానికి నా తరపున మా పిడిఎఫ్ తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను. ఈ సంతాప తీర్మానం ముగిసిన తరువాత, ఇంకా మిగిలిన మాజీ ఎమ్మెల్సీలు చాలా మంది ఉన్నారు, శ్రీ మాణిక్యరావుగారి లాంటి వారున్నారు, వారికి కూడా సంతాపం తెలియజేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్: అవి రేపు తెలియజేయడం జరుగుతుంది.

శ్రీ దాచూరి రామి రెడ్డి: థ్యాంక్యూ.

ఉ. 10.30

శ్రీ బి. మోహన్ రెడ్డిః అధ్యక్షా, మన మాజీ ప్రధాని వి.పి సింగ్ గారి మరణం పట్ల చాలా బాధ అనిపిస్తున్నది. ఎందుకంటే పరిపాలనాదక్షకుడు, ఈ దేశానికి దశ, దిశ చూపెట్టడానికి ప్రయత్నం చేసిన వాళ్లలో వారొక్కరని చెప్పక తప్పదు. ముఖ్యంగా రాజ వంశంలో పుట్టినప్పటికి బీదవాళ్లకు సామాజిక న్యాయం చేయాలనే ఆయన తపన చూస్తే ఎంతటి కష్టానికైనా ఓర్చుకున్నాడు అని తెలుస్తుంది. దానికి ఉదాహరణ మండల్ కమిషన్. ఆయన మండల్ కమిషన్ తీసుకువచ్చినప్పుడు ఎన్నో ఉద్యమాలు జరిగాయి. అనుకూలంగా, వ్యతిరేకంగా విద్యార్థులు పెట్రోల్, గ్యాస్ పోసుకొని ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రయత్నం చేశారు, కొందరు చనిపోయారు. ఈ రోజు చూస్తున్నటువంటి తేడాను పది, పదిహేను సంవత్సరాల క్రితం దానికి పూనుకున్నారంటే ఆయన యొక్క ముందు చూపును నేను తెలియజేస్తున్నాను. ఆయన త్యాగాలు చేయడంలో కూడా ముందున్నారు. ముఖ్యమంత్రి పదవి అయినా సరే తృణప్రాయంగా వదిలివేశాడు. శాసన సభ్యుడిగా, పార్లమెంటేరియన్‌గా కొన్ని విలువలకు కట్టుబడి పని చేశాడు. కేంద్రంలో కూడా ఆర్థిక మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా సిస్టమేటిక్‌గా ఈ దేశాన్ని పరిపాలించారు. ప్రధాన మంత్రి అయిన తర్వాత బి.జె.పి వాళ్లు వారి యొక్క మద్దతు ఉపసంహరించుకోవడం వల్ల ఎటువంటి బాధ పడకుండా తృణప్రాయంగా ప్రధాన మంత్రిగా కూడా ఆయన రాజీనామా చేశాడు.

ఆయన హాబీలు కూడా కవిత్వం వ్రాయడం, పెయింటింగ్ వేయడం. అవి ఆయన చక్కని అలవాట్లు. ఏది ఏమైనా ఒక మంచి పరిపాలకున్ని భారత దేశం కోల్పోవడం చాలా విచారకరం. వారి కుటుంబానికి భగవంతుడు ధైర్యం ఇవ్వాలని, స్వర్గలోకంలో ఉన్నటువంటి వి.పి.సింగ్ గారి ఆత్మకు శాంతి కలగాలని పెద్దలు రోశయ్య గారు ప్రతిపాదించిన సంతాప తీర్మానాన్ని నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను.

جناب سید الطاف حیدر رضوی: شکریہ، چیرمین صاحب! آج اس ایوان میں جناب وشوناتھ پرتاپ سنگھ کے گذر جانے پر جو اظہارِ تعزیت پیش کیا جارہا ہے، میں اپنی پارٹی ایم۔آئی۔ایم۔ کی طرف سے جناب وی پی سنگھ صاحب کے گذر جانے پر میں اظہارِ تعزیت پیش کرتا ہوں۔ وی پی سنگھ صاحب کے جو نمایاں کام تھے، ان میں میں سمجھتا ہوں کہ جو سب سے نمایاں کام یہ تھا کہ انہوں نے ہمیشہ سیکولرازم کو ترجیح دی، اور ایک ایسے وقت جبکہ ہندوستان میں فرقہ پرست طاقتیں سر اٹھانے کی کوشش کر رہی تھیں، اس دور میں وی پی سنگھ صاحب نے اپنی حکومت کی اور اپنے آپ کو وزیرِ اعظم بنائے رکھنے کی کوئی پرواہ نہیں کی۔ ویسے حالات میں انہوں نے رتھ یاترا کو روکا۔ نہ صرف سیکولرازم کا سر اونچا کیا، بلکہ اس ملک کے دستور کو ہمیشہ آگے رکھا۔ میں سمجھتا ہوں کہ ایسے لیڈر کافی کم ہوتے ہیں جنہوں نے سیکولرازم کو، اور ہندوستان کے دستور کو پیش نظر رکھ کر کام کیا ہو۔ ان کے نمایاں کاموں میں ایک کام تھا منڈل کمیشن رپورٹ جس کے تحت اقلیتوں، ایس سیز، ایس ٹیز، اور دلتوں وغیرہ کا بھی کافی خیال رکھا۔ وہ ایک عظیم قائد تھے جنہوں نے اقلیتوں اور پسماندہ طبقات کے لئے کام کیا۔ میں ان کو خراج پیش کرتا ہوں اور ہماری جماعت کی طرف سے اظہارِ تعزیت پیش کرتا ہوں۔

శ్రీ కె. యాదవ రెడ్డిః అధ్యక్షా, పెద్దలు, గౌరవనీయులు ఆర్థిక మంత్రి రోశయ్య గారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తూ రెండు విషయాలను నేను ఈ సందర్భంగా చెప్పదల్చుకున్నాను. వి.పి.సింగ్ గారు రాజ కుటుంబంలో జన్మించినా విద్యార్థి దశలోనే పేదరికాన్ని, బడుగు వర్గాల నిరుపేదరికాన్ని చూసి చదువుకునే రోజులలోనే స్పందించారు. బాల్యంలోనే వారికి బడుగు వర్గాల సేవల గురించి బీజం పడ్డ విషయం మనకు తెలుసు. దాని తర్వాత యువకుడిగా ఆచార్య వినోబా భావే గారి స్ఫూర్తితో 1957 లో భూదాన్ మూమెంట్‌లో చేరి తనకున్న ఆస్తిని, ఊరిలో ఉన్న ప్యాలెస్‌ను గాని, అలహాబాద్‌లో ఉన్న మూడు ప్యాలెస్‌లను గాని త్యాగం చేయడం జరిగింది. దాని తర్వాత ఆయన రాజకీయాలలో ప్రవేశించి దేశానికి ముఖ్యమంత్రిగా, ఆర్థిక మంత్రిగా మరియు ప్రధాన మంత్రిగా తాను చేసినప్పటికి వారు ఏ పదవికి కూడా కట్టుబడకుండా పదవికి త్యాగం చేసే స్ఫూర్తితో ఏ విషయం గురించి అయినా ముందుకు వచ్చి పదవులను త్యాగం చేసి తాను నమ్మిన సిద్ధాంతాల కొరకు పోరాడిన వ్యక్తి, మహానుభావుడు.

నేను వి.పి.సింగ్ గారితో కొంత కాలం పని చేయడం జరిగింది. నేషనల్ యూత్ పాలసీ గురించి ఆయన ప్రధాన మంత్రి కాకముందే ఒకసారి ఒక సెమినార్‌ను పిలవడం జరిగింది. దాంట్లో వి.పి.సింగ్ గారు యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ మన పెద్దలు చేసిన పొరపాట్లు మీరు యువకులుగా చేయకూడదు. బడుగు బలహీన వర్గాల కోరికలను మనం తీర్చడానికి మీరే ముందుకు రావాలని ఆరోజు ఆ సెమినార్‌లో చేసిన వారి ప్రసంగాన్ని విన్న ప్రతి యువ నాయకుడు ఎంతో స్పందించాడు. దాని తర్వాత ఆయన ప్రధాన మంత్రిగా మండల్ కమిషన్‌ను ఇంప్లిమెంట్ చేయడానికి పూనుకున్న దశలో ఎంతో మంది వ్యతిరేకించినప్పటికి దాన్ని ఇంప్లిమెంట్ చేయడానికి పూనుకున్న పరిస్థితులు, ప్రభుత్వం కోల్పోయిన సందర్భం కూడా మనకందరికీ తెలిసిన విషయమే.

ఇదే కాకుండా సెక్యులరిజం కొరకు ఆయన ఏ రకంగా అయితే ఆర్కిటెక్ట్ ఆఫ్ సోషియల్ ఇంజనీరింగ్‌గా ఆయనకు పేరు దక్కిందో అదే రకంగా ఈ సెక్యులరిజం కొరకు కూడా ఆయన చేసిన సేవ మొత్తం యావత్ భారత దేశం గుర్తుంచుకుంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. భారత దేశంలో ఉన్న బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు పాటుపడే సంస్థలకు అండగా నిలిచే ఒక పెద్ద మహనీయుడు, పెద్ద నాయకుడిని మనం కోల్పోయామని నేను ఈ సందర్భంగా తెలియజేస్తూ వారి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటిస్తూ సెలవు తీసుకుంటున్నాను .

ఉ. 10.40

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, పెద్దలు, ఆర్థిక, శాసన సభా వ్యవహారాల శాఖామాత్యులు, శ్రీ కె. రోశయ్య గారు, మాజీ ప్రధాని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారి మరణం, స్వర్గస్తులైన నేపథ్యంలో ప్రవేశ పెట్టినటువంటి తీర్మానాన్ని బలపరుస్తూ, ఇంతకు ముందు గౌరవ సభ్యులు వెలిబుచ్చినటువంటి అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ దేశంలో విలువల ఆధారిత రాజకీయాలను నడిపిన వ్యక్తిగా, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన వ్యక్తిగా చరిత్రలో శ్రీ వి.పి.సింగ్ గారు మిగిలిపోతారని ఈ సభ ద్వారా వారి గొప్పతనాన్ని శ్లాఘిస్తూ మనవి చేస్తున్నాను. ముఖ్యంగా వారి పరిపాలన కాలంలో ఇప్పుడే సభ్యులు చెప్పినట్లుగా మండల్ కమీషన్ కానివ్వండి, అవినీతి వ్యవహారాల్లో గానీ, వారు చూపిన చొరవ మరవలేనిది. అదే విధంగా బోఫోర్స్ విషయంలో రాజకీయ విపక్ష పార్టీలు దాన్ని స్వార్థానికి ఉపయోగించుకున్నా, స్వర్గీయ రాజీవ్ గాంధీ గారికి అందులో ఎటువంటి ప్రమేయం లేదనేది కోర్టు క్లీన్ చిట్ ఇచ్చినటువంటి నేపథ్యం కూడా వుంది. ఏది ఏమైనప్పటికి, ఆ విషయాల్లోకి పోకుండా, వారు ప్రధాన మంత్రిగా పనిచేసిన కాలంలో మన రాష్ట్ర సందర్శన కొరకు హైదరాబాదుకు

వచ్చిన సందర్భంలో, అప్పుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి గారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్న కాలంలో వారితో నేను యన్.యస్.యు.ఐ. రాష్ట్ర అధ్యక్షుడుగా వారిని కలవడం జరిగింది. రాష్ట్రంలో సంభవించిన తుఫాన్ తాకిడిని దృష్టిలో పెట్టుకుని జాతీయ విపత్తుగా ఆంధ్ర రాష్ట్రంలో వచ్చిన తుఫాన్‌ను డిక్లేర్ చేయవలసిందిగా వారిని మేము కోరిన సందర్భంలో, మేము విద్యార్థి స్థాయిలో చేసిన చిన్న డెలిగేషన్‌కు వారు ఎంతో కదిలిపోయి, వెంటనే స్పందించి దానికి సంబంధించిన వివరాలను కోరి దానిపై చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. అంటే ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే మేము విద్యార్థి స్థాయిలో చిన్న డెలిగేషన్ చేసినప్పటికి వారు చూపిన చొరవ చాలా గొప్పది. వారి యొక్క స్పందననూ ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఆసుపత్రిలో డయాలసిస్‌లో బెడ్ మీద వున్నటువంటి వ్యక్తి, క్యాన్సర్ వ్యాధితో వున్నటువంటి వ్యక్తి, తుది శ్వాస విడిచేటప్పటికి కూడా సామాజిక స్పృహతో, అటు రైతు సమస్యలపై గానీ, ఇటు దేశ సమస్యలపై గానీ ఎక్కడన్నా ఉద్యమాలు జరుగుతూ వుంటే, ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా, అటువంటి ఉద్యమాల్లో పాల్గొన్న వ్యక్తి, ఈ రోజు అందరు చెప్పినట్టుగా ఆదర్శప్రాయ రాజకీయాలను నడిపిన వ్యక్తిగా ఒక ఉదాహరణగా వారు నిలబడ్డారని, ఈ సందర్భంగా వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తూ, వారి ఆత్మకు శాంతి కలగాలని ఈ సభ ద్వారా మీద్వారా నేను కోరుకుంటూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ పి.వి.రంగారావు: అధ్యక్షా, మాన్యులు, పెద్దలు, ఆర్థిక మంత్రి శ్రీ కె. రోశయ్య గారు సభలో ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని బలపరుస్తూ, మాజీ ప్రధాన మంత్రి, శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారి మరణానికి నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, నాకు తెలిసినటువంటి మూడు, నాలుగు విశేషాలను ఈ సందర్భంగా ఆయన గురించి ప్రస్తావించదలచాను. శ్రీ వి.పి. సింగ్ గారికి, మా కుటుంబానికి దాదాపు ఇరవై ఐదు, ముప్పై సంవత్సరాల వ్యక్తిగత అనుబంధం ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పటి నుండి వున్నది. ఒక రాజకీయవేత్త, ఒక తాత్వికవేత్త, ఒక చిత్రకారుడు, ఒక రచయిత, ఒక దూరదృష్టిగల ఆలోచనాపరుడు, ఇవన్నీ కలిపిన వ్యక్తిత్వం శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారిది. "Problems either make you or break you. The hammer that can break glass can shape steel. It is up to you to become a glass or steel. You should have the willpower of steel and vision of glass", This is said by Charles Colton Caleb. శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారివి వెన్నెలాంటి మృదుత్వపు మాటలు, కఠినమైన నిర్ణయాలు తీసుకునే విశ్వాసం ఆయనలో చాలా మెండుగా వున్నది. విలువలకోసం పోరాడి, విలువల కోసం జీవించి, విలువల కోసం అవసరమైతే తాను నమ్మిన సిద్ధాంతాల కోసం, ఏ పదవినైనా త్యాగం చేయగల్గిన ఆత్మవిశ్వాసం వున్న అరుదైన నాయకులల్లో విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారు ఒకరు. బహుశా శ్రీ వి.పి.సింగ్ మరణం, వి.పి., పి.వి. మరణాల్లో ఒక సామీప్యత, సారుప్యత వుందేమోనని అనుకుంటున్నాను. పి.వి. మరణించినప్పుడు "సునామి" వచ్చింది. వి.పి. మరణించినప్పుడు "ఉగ్రవాదం'' మధ్యలో మనమందరం వున్నాం. ఈ సునామీ, ఉగ్రవాదం రాకుండా వుండింటే, సరైన విధంగా పి.వి.కి, వి.పి.కి నివాళులు ఈ దేశం సమర్పించేదేమోనని అనుకుంటున్నాను. ఆయన ఏమి మాట్లాడుతారో, "యథా చిత్తం తథా వాచ, యథా వాచస్ తథా క్రియా, చిత్తే వాచి క్రియేయంచ విశ్వనాథం ఏకరూపతా". రాజకీయాల్లో వున్నవాళ్లు నేర్చుకోవాల్సిందేమిటంటే, "యథా చిత్తం తథా వాక్యం" ఆలోచన ఏదో, వాక్యమదే వుండాలి. ఏది వాక్యమో అదే పని వుండాలి. "చిత్తం, వాచం, క్రియం" ఈ మూడు సక్రమంగా వుండ కల్గిన చాలా అరుదైన నాయకుల్లో శ్రీ విశ్వనాథ ప్రతాప్ సింగ్ గారు ఒకరు. ఆయన పదహేడు సంవత్సరాలుగా అనారోగ్యంగా బాధపడుతున్నప్పుడు, ఆ అనారోగ్యంలో వున్నప్పుడు కూడా చాలా సందర్భాల్లో మా నాన్న గారి దగ్గరకు వచ్చి అనేక రకాల సమాలోచనలు చేసుకునే వారు. నాన్న గారు చనిపోయిన తరువాత ఢిల్లీలో మా గృహముందు నాన్న గారి శవం వుంచిన సమయంలో ఆయన వీల్ ఛైర్‌లో, ప్రత్యేక వాహనంలో అక్కడకు వచ్చి, అక్కడినుండి నలుగురు వ్యక్తులు ఆయనను చేతులతో

మోసుకుని తెస్తే నాన్న గారి శవం వద్ద కూర్చొనప్పుడు, ఆయన మాట్లాడిన మాటలేమిటంటే, "పి.వి. వెళ్లిపోయిన తరువాత నాకు మార్గదర్శకత్వం చేసే నాయకుడు నాకు లేడని" ఆయన విలపించినప్పుడు, అక్కడ వున్నటువంటి మా కుటుంబ సభ్యులందరి మనస్సులు ఆర్ద్రత చెంది, మా కుటుంబంలో ఒక సభ్యుడు చూడాల్సినంత ఆత్మీయత ఏర్పడిందని నేను భావిస్తున్నాను. జాతి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారిని ఏ విధంగా గుర్తు చేసుకుంటుదో మహాత్మాగాంధీని ఏ విధంగా జ్ఞాపకంచేసుకుంటుందో, బడుగు, బలహీన వర్గాల కోసం శ్రీ వి.పి.సింగ్ గారు కృషి చేసిన అనేక కార్యక్రమాలు, వారు చేసిన అభివృద్ధిని అందరూ తప్పకుండా అనుక్షణం జ్ఞాపకం చేసుకుంటారని నేను మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను.

جوشِ دریا سے کہتا ہے    سمندر کا سکوت
جس میں جتنا ظرف ہے،    اتنا ہی خاموش

"జోషె దరియా సే కహతా హై
సమందర్ కా సుకూత్
జిస్నే జిత్నా జర్ఫ్ హై
ఉత్నాహీ ఖామూష్".

అంటే "ఉరుకులు, పరుగులు పెడుతున్న నదితో సముద్రం అంటున్నదట. ఏమిటంటే ఎంత బడబాన నీలో వున్న అంత ప్రశాంతంగా వుండడం నేర్చుకో" అని శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్‌గారు కూడా జీవితంలో వచ్చే పోరాటాలకు, ఆరాటాలకు, యుద్ధాలకు, విషాదాలకు, అమృతాలకు, అమృతతుల్యాలకు, విషపదార్థాలకు, దగ్గరకు వచ్చి, ఆర్భాటాలకు అతీతంగా జీవించే ఒక ప్రశాంతమైన వ్యక్తిత్వాన్ని ఈ దేశానికి అందించాడని నేను భావిస్తాను. ఆయన మాటల్లోనే చెప్పాలంటే "the World is a tragedy to those who feel, but a comedy to those who think" అలా అయితే ఎవరు ఆలోచిస్తారో, అలా ఆలోచించగల్గిన వ్యక్తి, బాధపడగలిగే వ్యక్తి, స్పందించగల్గిన వ్యక్తికి ఈ ప్రపంచం ఒక విషాద నాటకం, రంగస్థలం, కానీ ఆలోచించగల్గిన వ్యక్తికి, ఏ మాత్రం కొద్దిగా ఆలోచించగల్గినా కూడా ఈయొక్క విషయం ఉపద్రవంగా కనబడుతుంది. విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారి యొక్క గొప్ప చరిత్ర గురించి ఇందాక మన మిత్రులు ఎవరో చెప్పారు. విద్యార్థి లోకానికి, యువ లోకానికి ఆదర్శప్రాయంగా వుంటుంది పాఠశాలల్లో ఆయన జీవిత విశేషాల గురించి క్లుప్తంగా విద్యార్థులకు అందిస్తే ముందు తరాల వారు కూడా ఏ విధంగా పదవిని త్యాగం చేయడానికి ఆత్మ విశ్వాసంతో, అవసరమైతే ధైర్యంతో జీవించాలో, ఏ విధంగా రాజకీయాల్లో ఉన్నతమైన విలువలకు స్థానం ఇవ్వాలో తెలుస్తుంది. విశ్వనాధ్ ప్రతాప్ సింగ్ గారి యొక్క జీవితం ఒక ఆదర్శప్రాయమైనదిగా భావిస్తూ నా తరుపున, మా కుటుంబసభ్యుల తరుపున, ఈ సభ తరపున కూడా నా హృదయపూర్వకమైన నివాళి, నా మిత్రుడు, ఆయన పెద్ద కుమారుడైన శ్రీ అజయ్ సింగ్ గారికి అందించాల్సిందిగా అభ్యర్థిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి. కమలాకర్ రావు: భారత దేశ మాజీ ప్రధాన మంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారి మృతి పట్ల ఈ సభలో పెద్దలు శ్రీ కె. రోశయ్య గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తున్నాను. ఒక జమిందార్ కుటుంబంలో పుట్టిన సోషలిస్టు భావనల స్ఫూర్తితో కాంగ్రేస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. వారు మొదటిసారిగా 1967వ సంవత్సరంలో హెచ్.ఎన్. బహుగుణ గారి శిష్యరికంలో ప్రపథమంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభలో శాసన సభ్యులుగా ఎన్నికకాబడ్డారు. తరువాత 1971వ సంవత్సరంలో కాంగ్రేస్ పార్టీ పరంగా మొదటిసారిగా పార్లమెంటుకు రాగలిగారు. అదే కాలంలో, 1973 వ సంవత్సరంలో వారు మొదటిసారిగా డిప్యూటీ

మినిస్టర్ ఫర్ కామర్స్‌గా శ్రీమతి ఇందిరాగాంధీ గారి క్యాబినెట్‌లో నియమించబడినారు. అప్పుడు మన దివంగత నేత శ్రీ కె.వి. రఘునాథ రెడ్డి గారు మినిస్టర్ ఫర్ స్టేట్ విత్ ది ఇండిపెండెంట్ ఛార్జ్, ఆయన క్రింద లేబర్, కామర్స్, యం.ఆర్.టి.పి. మూడు శాఖల్లో ఒక శాఖకు ఈయన డిప్యూటీ మంత్రిగా వాణిజ్య శాఖకు వున్నారు. ఆయన యొక్క పరిపాలన అనుభవమంతా మన కె.వి. రఘునాథరెడ్డి గారి వద్ద నేర్చుకున్నారని చెప్పేవారు.

ఉ.10.50

ఆయన ఎం.పీ.గా ఉన్నపుడు ఉన్న చిన్న క్వార్టరులోనే మంత్రిగా ఉన్నపుడు కూడా కొనసాగేరు. ఆయన పక్క క్వార్టరే మా రామభూపాల్‌రెడ్డి గారి ద్వారా నాకు రావడం, నేను 3 సంవత్సరాల పాటు అందులో వుండి, వి.పి. సింగ్ గారి నేబర్‌గా కొనసాగే అవకాశం నాకు కలిగింది. మా కుటుంబ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు సన్నిహితంగా వుండే వారు. వారి పెద్దబ్బాయి అజయ్‌సింగ్ అక్కడనే చదువుకోవడం జరిగింది. వి.పి. సింగ్ గారు మంత్రిగా ఉన్నపుడు కూడా వారి అబ్బాయికి చదువు చెప్పేవారు. He is a man of simplicity with great thinking. తరువాతి కాలంలో రాజీవ్ గాంధీ గారు ప్రధానమంత్రిగా ఉన్నపుడు వారు ఆర్థిక శాఖా మంత్రిగా ఉండే వారు. మన్మోహన్‌సింగ్ గారు ఫైనాన్సు సెక్రటరీ గా రావడం, వారి కాలంలోనే ఆర్థిక సంస్కరణలకు పునాది వేయడం, దానికి రాజీవ్ గాంధీ స్ఫూర్తి, మన్మోహన్ సింగ్ గారి సపోర్టు, వి.పి. సింగ్ గారి పరిపాలనా దక్షత కలిసి వచ్చాయి. దాని తర్వాత వారు ప్రధాన మంత్రి కావడం జరిగింది.

దాని కంటే ముందు ఒక విషయం – రాజీవ్ గాంధీ గారు రాజకీయాలలోకి రావడం, రాగానే ఆయన అవినీతిపై పోరాటం జరుపుతానని చెప్పడం, మీడియా అంతా, మీ క్యాబినెట్‌లో మినిస్టర్లు ఎవరని అడిగితే వెంటనే ఇన్‌స్టాంట్‌గా వారు వి.పి. సింగ్ గారి పేరు, విజయభాస్కర రెడ్డి గారి పేర్లు చెప్పారు. అంత మనసుకు హత్తుకునే వ్యక్తులుగా రాజీవ్ గాంధీ గారు మనస్ఫూర్తిగా చెప్పినవి ఈ రెండు పేర్లూనూ. They are the examples for honesy. ఆ విధంగా జరిగిన వారి జీవిత ప్రస్థానంలో పదవులు ఎన్ని వచ్చినప్పటికీ బడుగు వర్గాల నాయకుడిగా, సోషలిస్టు నాయకుడిగా ఒక క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా భావి తరాల వారికి స్ఫూర్తిదాతగా ఉంటారని నేను భావిస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ షేక్ హుసేన్ : అధ్యక్షా, గౌ. శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి, పూజ్యులు రోశయ్య గారు ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానాన్ని హృదయపూర్వకంగా నేను బలపరుస్తున్నాను. అధ్యక్షా, జాతస్య మరణం ధ్రువం. పుట్టిన ప్రతి వ్యక్తీ చనిపోక తప్పదు. తాను జీవించిన కాలంలో ఏ ఏ మంచి విషయాలు ఈ సమాజానికీ, మానవ లోకానికి వదలిపెట్టిపోయాడనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటే, దివంగత ప్రధాన మంత్రి వి.పి. సింగ్ గారు తన పోరాట పటిమను, సాగించిన ఉద్యమాలు, తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలు – వీటి నన్నింటినీ మనకు వదలిపెట్టి పోయారని మనం ఆకళింపు చేసుకోవాల్సి వుంది.

ఇంకో ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఆయన గొప్ప సాహితీకారుడు. ఒక విషయం మనం ఇక్కడ గమనించాల్సిన అవసరం ఉంది. రాజకీయం మేధోవ్యాపారం . సాహిత్యం హృదయ వ్యాపారం. ఈ రెండింటికీ పొసగదు అధ్యక్షా. ఇది కొంతమంది అరుదైన వ్యక్తులలోనే ఉంటుంది. అటువంటి మహానుభావుడు వి.పి. సింగు గారు. వారి కుటుంబానికి నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేసుకుంటూ, వారి కుటుంబానికి గుండె నిబ్బరాన్ని కలుగజేయాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను.

శ్రీ బి. చెంగళ్ రాయుడు : అధ్యక్షా, పెద్దలు, ఆర్థిక శాఖా మంత్రి రోశయ్య గారు ప్రవేశ పెట్టిన వి.పి. సింగు గారి సంతాప తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తూ, వారి కుటుంబ సభ్యులకు ఈ సభ ద్వారా నా సంతాపాన్ని తెలియ జేస్తూ, రెండు ముక్కలు మీ ముందు పెట్టే ప్రయత్నం చేస్తాను.

వి.పి. సింగు గారు ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజున నేను ఢిల్లీలో ఒక పెద్దాయన ఇంట్లో ఉన్నాను. ఆ రోజు వారు ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి, నేరుగా వారి ఇంటికి వచ్చారు. ఆయన రావ డంతోనే నేను బయటకు వచ్చాను. ఆయన చెప్పిన మాట ఒకటే. మీరు నన్ను ముఖ్యమంత్రిగా చేసే దానికి చొరవ చూపించి, నన్ను ముఖ్యమంత్రిగా చేయించగలిగారు కాంగ్రెసు పార్టీ ద్వారా. ఈ రోజు ప్రజలు నన్ను ప్రధాన మంత్రిగా చేశారు. ఈ సందర్భంగా నేను మిమ్మల్ని కోరేది ఒకటే. మీరూ, మీ శ్రీమతి గారూ వచ్చి మా ఇంట్లో ఒక కప్పు కాఫీ తాగండి అని. ఇది ఎందుకు చెబుతున్నానంటే, అధ్యక్షా, ఎదిగే కొద్దీ ఒదిగే మనిషి ఆయన అని చెప్పడా నికే.

ఆయన వెళ్లి తిరిగి వచ్చేక చెప్పింది ఏమిటంటే, విశ్వనాధ్ ప్రతాప్ సింగ్ గారి శ్రీమతే స్వయంగా వచ్చి తమకు టీ అందించేరని. అంతమంది సిబ్బంది ఉన్నప్పటికీ వారే అందించారని చెప్పేరు.

ఆ చెప్పిన వ్యక్తి పి. శివశంకర్ గారు. వారింట్లో నేను ఉన్నపుడు జరిగిన సంఘటన ఇది. ఆయన ఒక స్టేట్స్ మన్. A politician thinks of next elections. But a Statesman thinks of next generation. ఒక బలహీన వర్గానికి మంచి అవకాశాన్ని కల్పించి, మండల్ కమిషన్ ద్వారా బలహీన వర్గాల ఉన్నతికి కృషి చేసిన వ్యక్తి ఆయన అని మీ ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను.

ఇంకొక ముఖ్యమైన విషయం . రామాయణం టీవీ సీరియల్‌గా వచ్చినపుడు హిందూ మతోన్మాదం పెరిగి పోతున్నదని ఆర్టికల్స్ పబ్లిష్ చేస్తున్న తరుణంలో అది తప్పని చెప్పిన వ్యక్తి ఆయన. రామాయణం ప్రతి ఒక్కరి హృ దయంలో ఉంది. రాముడు ప్రతి ఒక్కరి హృదయంలో ఉన్నాడు. బీజేపీ వారు కోరుకుంటున్నట్లు ప్రత్యేకించి రామ మందిరం అవసరం లేదు. ప్రతి ఒక్క ఊరిలో, సందులో, గొందులో రామమందిరం కట్టుకుని వారు పూజలు చేసు కుంటున్నారు. వీరు పిచ్చి పట్టి తిరుగుతున్నారన్న మాట కూడా చెప్పిన వ్యక్తి ఆయన అని మనవి చేస్తున్నాను. అటువంటి మహానుభావుడికి ఎంత పెద్ద నివాళి అర్పించినా తక్కువే అవుతుంది. ఇప్పుడే రామిరెడ్డి గారు చెప్పిన ట్లు, వారి జీవిత సారాన్ని పుస్తకాల రూపంలో ప్రచురించి, పాఠ్యాంశాలుగా పెట్టి, వారి ఉన్నత విలువలను అందరికీ అందేలా కృషి చేయాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, పెద్దలు రోశయ్య గారు ప్రవేశపెట్టిన మాజీ ప్రధాని వి.పి. సింగు గారి మరణానికి తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తున్నాను. ఈ దేశంలో రాజకీయ నాయకులు ఏ విధంగా ఉండాలి, ప్రజలు, రాజకీయ నాయకులు ఏ విధంగా ప్రవర్తించాలి అనే దానికి ఆయన జీవితం ఒక గొప్ప గుణపాఠంగా ఉంటుంది. అనేకమంది నాయకులు వి.పి. సింగు గారిని గురించి చెప్పినపుడు, చెప్పిన విషయాలే చెప్పకుండా, ముఖ్యంగా ఈ దేశం సంక్షోభంలో ఉన్నపుడు మతోన్మాదులు ఈ దేశాన్ని ముక్కలు ముక్కలుగా చేయాలనే ఒక కార్యక్రమాన్ని తీసు కున్నపుడు, బీజేపీ ద్వారా అటువంటి మతోన్మాదులు అధికారంలోకి వచ్చినపుడు, ఈ దేశంలో ఒక విచ్ఛిన్నకరమైన వాతావరణాన్ని అది సృష్టిస్తుందని, కాబట్టి దీనిని ఆపాలని ఒక దృఢ నిశ్చయంతో రథ యాత్రని ఆపి, తన పదవి

పోయినప్పటికీ కూడా చలించని ఒక గొప్ప లౌకిక వాదిగా విశ్వనాథ్ ప్రతాప్ సింగు గారు ఈ దేశ ప్రజలకు కనిపిస్తాడు.

ఉ. 11.00

అదే క్రమంలో 85 శాతం ప్రజలు అధికారానికి, అనేకమైనటువంటి వాటికి దూరంగా ఉన్నారు. 15 శాతం మంది మాత్రమే ఈ దేశాన్ని నిర్దేశిస్తూ ఉన్నారు. ఇది కాదు కావలసింది, ఈ దేశం మిగతా ప్రపంచ దేశాల సరసన సౌమ్యంగా ఉండాలంటే డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చినటువంటి ఈ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం చిరకాలం ఉండాలంటే ప్రజాస్వామ్యంలో భాగస్థుల్ని చేయండి పేదళ్ళని, ఆయన తీసుకున్నటువంటి ఈ మండల కమీషన్‌కి కానివ్వండి, ఆ తరువాత వచ్చినటువంటి అనేక వాదనలను కానివ్వండి, ప్రతాప్‌సింగ్ గారిని చూపిస్తున్నాయి. పేద ప్రజలపట్ల అతనికున్నటువంటి ఒక సంతోషకరమైనటువంటి ప్రేమ, అదే క్రమంలో ఇందిరాగాంధీగారు జాతీయీకరణ చేసిన తరువాత కూడా పేద ప్రజలకి చాలావరకు ఉద్యోగాలు రాలేదు అన్నీ అక్కడే నిలిచిపోయాయి అని ఉన్నటువంటి తరుణంలో వి.పి. సింగ్ గారు తీసుకున్నటువంటి ఒక నిర్ణయం ఈ దేశంలో బ్యాక్‌లాగ్ వేకెన్సీస్‌ని ఐడెంట్‌ఫై చేసి ఈ దేశంలో, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా చదువుకున్నవాళ్ళకి ఉద్యోగాలు ఇవ్వండి అని చెప్పినటువంటి వారు ప్రధాని శ్రీ వి.పి. సింగ్ గారు. పేదలు, ఎస్.సి., ఎస్.టి. లే కాకుండా ఈ దేశంలో ఉన్నటువంటి బి.సి.లు కానీ, ఓ.బీ.సీ.ల యొక్క కాన్సెప్ట్‌ని కూడా ఈ దేశానికి పరిచయం చేసినటువంటి ఒక రాజనీతిజ్ఞుడుగా, వి.పి. సింగ్ గారు దేశ చరిత్రలో నిలిచిపోతారు. ఆయన చనిపోయిన క్రమంలో నేర్చుకోవలసింది పాఠ్యపుస్తకాలలో వేసినా, ఇప్పుడున్నటువంటి రాజకీయ నాయకులుగానీ, రాబోయే తరంలో ఉన్నటువంటి రాజకీయ నాయకులు గానీ, వచ్చే వాళ్ళు గానీ, ఆయన జీవితాన్ని, ఆయన నడిపినటువంటి రాజకీయ విలువల్ని, వీటిని గుణపాఠాలుగా తీసుకుని, ఈ దేశ భవిష్యత్తుకోసం మంచి రాజకీయాలు నడపాలని, ఆయన మరణం తన కుటుంబానికే కాక ఈ దేశానికి కూడా ఒక తీరని లోటుని మిగిల్చింది. కాబట్టి అయన కుటుంబానికీ, ఈ దేశానికి ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

جناب حافظ پیر شبیر احمد: جناب چیرمین صاحب! جناب روشیا صاحب اور جتنے ہمارے ساتھیوں نے جناب وشوناتھ پرتاپ سنگھ کے تعلق سے جوکہا ہے، میں اس کی بھر پور تائید کرتا ہوں، اور افسوس کرتا ہوں کہ ایک ایسے قائد آج دنیا میں نہیں ہیں جو سیکولرازم کے علم بردارر ہے ہیں، اور خصوصاً اقلیتوں کے تعلق سے انہوں نے ہمیشہ آواز اٹھائی ہے، چاہے وہ حکومت میں ہوں یا حکومت کے باہر ہوں، ہمیشہ جب بھی مسلمانوں کے خلاف سازشیں کی گئی ہیں، انہوں نے آواز اٹھائی ہے۔ مجھے یاد ہے کہ جب بابری مسجد شہید ہوئی تھی، اس وقت وہ ہمارے ایک قائد کو بلا کر مسجد کے معاملہ میں ایک بات طے کر رہے تھے، لیکن اس وقت کچھ فرقہ پرست طاقتوں نے انکے خلاف آوازیں اٹھائی تھیں۔ بے شک ایک بہت اہم قائد آج دنیا سے چلے گئے ہیں، لہذا میں رنج وغم کے ساتھ انکو خراج عقیدت پیش کرتا ہوں۔

శ్రీ బి. రాధాకృష్ణయ్య : అధ్యక్షా, మన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డిగారి తరఫున పెద్దలు, గౌరవనీయులు మన శాసన సభ వ్యవహారాల మంత్రి రోశయ్య గారు ప్రవేశపెట్టిన ఈ సంతాప తీర్మానాన్ని మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. మహానుభావులు జ్యోతీరావు పూలే గారు, మహాత్మాగాంధీ గారు, బాబా సాహెబ్ అంబేద్కర్ గారు అలాగే బడుగు, బలహీన వర్గాల వారికి ఒక వాయిస్ కల్పించినటువంటి శ్రీమతి ఇందిరాగాంధీ గారు ఈ దేశంలో మరణించినప్పటికీ కూడా శాశ్వతంగా జీవించిన విధంగా గుర్తు పెట్టుకోవలసినటువంటి అవసరం ఎంతైనా ఉంది. తరువాత వి.పి. సింగ్ గారు బడుగు, బలహీన వర్గాల కోసం ముఖ్యంగా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ కోసం వారి జీవితంలో, ఎప్పుడూ లేని విధంగా మేలు చేయడానికి తల పెట్టినటువంటి ఈ మండల్ కమీషన్

రిపోర్ట్ అమలుని ఈ దేశంలో వేరే ఎవరూ చేయలేదనే దానికి ఎన్నో నిదర్శనాలున్నాయి. వారు మండల్ కమీషన్‌ను ఆమోదించినప్పుడు బ్యాక్‌వర్డ్ క్లాసెస్ మీద, బలహీన వర్గాల మీద ఆ నాడు ఏ పార్టీ అని లేకుండా, తారతమ్యాలు లేకుండా అన్ని పార్టీలలో ఉన్నటువంటి అగ్ర వర్ణాలుగా ఉద్యమం రూపొందించి వారిని తీసుకెళ్ళేటటువంటిది ఈరోజుకీ గుర్తుంటుంది. ఆనాడు వీధుల్లో ఉద్యమాలు నడిపారు. " ఇండియాలో ఓ.సి.ల కన్నా ఆఫ్రికాలో నీగ్రోలు మిన్న" అని ప్లే కార్డ్సు వ్రాసి, స్లోగన్స్ వ్రాసి ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో అనేక చోట్ల వి.పి. సింగ్ గారిని బదనామ్ చేసిన అనేక సందర్భాలు మనకు గుర్తు ఉన్నాయి. అయినప్పటికీ కూడా వారు ఏ రోజూ కాంప్రమైజ్ కాలేదు. జంకలేదు, భయపడలేదు, తనయొక్క దృఢత్వంతో తన యొక్క మార్గంలో తాను వెడుతూ ఈ దేశంలో ఉన్న బలహీనవర్గాల వారికి ఒక ఆరాధ్య దేవుడుగా మిగిలిపోయారని మనవి చేస్తున్నాను. వారి యొక్క మరణం బలహీనవర్గాలకి ముఖ్యంగా బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌కి అందరికీ కూడా తీరని లోటు. ఇది తిరిగి పూరించలేనటువంటి పరిస్థితి. పెద్దలు ఎంతోమంది చెప్పినట్లు ఈ రోజుకూడా అన్ని పార్టీలు బీ.సీ. ఉద్యమాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రయత్నం చేస్తూ బీ.సీ.లకి రాజ్యాధికారం అనేటటువంటి లైన్లో మేమున్నాం ముందు మేమున్నాం అంటూ మాట్లాడ్డం అనేటటువంటిది ఒరిజినల్‌గా వి.పి.సింగ్ గారి దగ్గర నుంచి వచ్చినటువంటి స్ఫూర్తి అని మనవి చేసుకుంటూ మరొకమారు వారికి ఈ రాష్ట్ర బ్యాక్‌వర్డ్ క్లాసెస్ తరఫున, ఈ శాసన మండలి తరఫున వారికి నా పూర్తి సంతాపాన్ని తెలియచేస్తూ విరమించుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : "భారతదేశ మాజీ ప్రధానమంత్రి శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది."

శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారు 1931, జూన్ 25వ తేదీన అలహాబాద్‌లో జన్మించారు. వీరు 1989, డిశెంబరు 2 వ తేదీ నుండి 1990, నవంబరు 10 వ తేదీ వరకు 10వ ప్రధాన మంత్రిగా సేవలందించారు.

భారతదేశ రాజకీయ చరిత్రలో శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారు ప్రముఖ పాత్ర పోషించారు. పేదల, వెనకబడిన వర్గాల అభ్యున్నతికై వీరు ఎంతగానో కృషి చేశారు. ఈ కృషి భారత సమాజ వికాసానికి ఎంతగానో దోహదపడింది. ప్రభుత్వ రంగ సంస్థలలోని అన్ని ఉద్యోగాలలో ఇతర వెనుకబడిన తరగతుల వారికి కేటాయించిన నిర్ణీత కోటాను అమలు చేయాలని మండల కమీషన్ చేసిన సిఫారసులను అమలు చేసేందుకు శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారు తీసుకున్న నిర్ణయానికి గాను విశేషమైన ప్రాచుర్యాన్ని పొందారు.

వీరు 1969 నుండి 1971 వరకు, మరియు 1981 నుండి 1983 వరకూ ఉత్తరప్రదేశ్ శాసన సభ్యులుగా సేవలందించారు. వీరు 4 పర్యాయాలు లోక్ సభకు, ఒకసారి రాజ్య సభకు ఎన్నిక అయ్యారు.

వీరు 1980లో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా సేవలందించారు. శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉత్తరప్రదేశ్‌లో ప్రత్యేకించి నైరుతి గ్రామీణ జిల్లాలలో తీవ్రంగా ఉన్న బందిపోట్ల కార్యకలాపాలను కఠినంగా అణిచివేశారు.

శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారు శ్రీమతి ఇందిరా గాంధీ, శ్రీ రాజీవ్ గాంధీల మంత్రి వర్గములలో వాణిజ్యం, ఆర్థిక, రక్షణ మరియు పర్యావరణ శాఖలకు కేంద్ర మంత్రిగా సేవలందించారు. వీరు 1987లో జనమోర్చాను స్థాపించారు. జనతాదళ్ అధ్యక్షునిగా పని చేశారు.

వీరికి చిత్రకళ, ఫోటోగ్రఫీ, కవిత్వాలలో చక్కని ప్రవేశం ఉంది.

శ్రీ విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ గారు 2008, నవంబరు 27వ తేదీన మరణించారు.

వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషముల పాటు మౌనం పాటిద్దాము.

(సభ రెండు నిముషములు మౌనం పాటించింది.)

ఉ.11.10

(శ్రీ పొగాకు యాదగిరి వి.పి. సింగ్ అమర్ హై, వి.పి.సింగ్ అమర్ హై అని నినాదాలు చేశారు.)

## ii) ముంబాయిలో తీవ్రవాదుల దాడిలో మరణించిన వ్యక్తుల మృతిపట్ల సంతాపం

శ్రీ కె. రోశయ్య: భారతదేశంలో బొంబాయి వాణిజ్య కేంద్రంగా, క్యాపిటల్ సిటీగా పేరు తెచ్చుకుంది. ఈ మధ్యనే బొంబాయి ముంబాయిగా పేరు మార్చుకుంది. ముంబాయిలో ఇటీవల జరిగిన సంఘటన దేశ ప్రజలనే కాకుండా ప్రపంచంలోని శాంతికాముకులందరి హృదయాలను కలచివేసింది. భారతదేశంలో ఈ దుశ్చర్యకు పాల్పడుతున్న సందర్భంలో ప్రతి కుటుంబంలోని వారు, ఏ వృత్తిలో ఉన్న వారైనా పిల్లలు, తల్లి, తండ్రి వంటావార్పు ప్రక్కన పెట్టి టివిలకు అతుక్కుపోయారు. ఆ విధంగా జాతి మొత్తం ఈ దుస్సంఘటనను చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. గతంలో కొన్ని సంఘటనలు జరిగాయి. భారీనష్టం జరిగిన సందర్భాలున్నాయి. ఈ దుర్మార్గపు దాడులను అరికట్టడానికి మన సైన్యం కాని ప్రత్యేకంగా ఉన్న దళాలు 60 గంటలు శ్రమ చేయవలసి వచ్చింది. ముంబాయిలో ఏకకాలంలో 12 సెంటర్సులో దాడులు చేయడం జరిగింది. ఒకవైపు గ్రెనేడ్స్ మరొకవైపు బలమైన ఆయుధాలు, ఎ.కె.47 తుపాకులతో మన దేశీయులా, విదేశీయులా అనే తరతమ బేధం లేకుండా హోటల్సులో కనపడిన వారిని కనపడ్డట్టు కాల్చివేశారు. మృతులు 180 వరకు ఉన్నారని చెబుతున్నారు. పిరికి పందలైన ఈ ఉగ్రవాదులు పాల్పడిన చర్యలు ప్రపంచంలోని అన్ని దేశాలు, పాకిస్థాన్‌తో సహా ఖండించడం జరిగింది.

1993లో ముంబాయి నగరంలో ఒకే సమయంలో సీరియల్ బాంబ్స్ పేలడం జరిగింది. అదే విధంగా మొన్న గురు, శుక్రవారాలలో ఈ దాడులు చూస్తే ముంబాయిని టార్గెట్‌గా చేసుకుని చేస్తున్నారని భావన కలుగుతుంది. భారతదేశానికి వాణిజ్య రాజధాని, సంపన్నమైన ప్రదేశం ముంబాయి. అక్కడకు దేశ విదేశాల వారు వ్యాపార నిమిత్తం, వ్యవహారాల నిమిత్తం వస్తుంటారు. ఈ దురాగతం ఒక వైపున జరుగుతుంటే ఇంకొక వైపు శవాలు కుప్పల్లాగ పడుతుంటే, మన భారత ప్రధాని మన్మోహన్ సింగ్‌గారు, యుపిఎ ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ అక్కడకు వెళ్లి వారిని ఓదార్చి , సైనికులకు భరోసా ఇచ్చి ఆత్మస్థైర్యం కలిగించారు. నేను ఆది వారం ఢిల్లీలో ఉన్నాను. అప్పుడు ప్రధానమంత్రి అధ్యక్షతన ఆల్‌పార్టీ సమావేశం జరిగింది. ఇటువంటి దారుణమైన సంఘటనలు జరుగుతుంటే అధికారంలో ఉన్న వారు కాని బయట ఉన్నవారు కాని ఎవరైనా కాని సంయమనంతో వ్యవహరించడం జరిగింది. ఈదేశంలో ఎన్నో మతాలు, విభిన్న సంస్కృతులు ఉన్నాయి. సుమారు 60 గంటలు ఘోరకలి సాగుతుంటే దేశ ప్రజలు పాటించిన సంయమనాన్ని మనందరం అభినందించాలి. ఉదాహరణకు రోడ్డు మీద వెళుతున్న పిల్లవాడిని కాని ముదుసలిని కానీ లారీ ఏదైనా ఢీ కొట్టి చంపితే, అక్కడున్న వారంతా కులం,

మతం అని చూసుకోకుండా దాడులు చేసిన సంఘటనలు మనం చూస్తున్నాము. గతంలో బెంగుళూరు, అహ్మదాబాద్, జైపూర్, హైదరాబాద్ లలో విధ్వంసం జరిగిన సంఘటనలు మన మనస్సులో ఉన్నాయి. మక్కామసీదు, లుంబినీపార్క్, గోకుల్‌ఛాట్ లలో కూడా దాడులు జరిగాయి. ఎప్పటికప్పుడు వాటిని అణచివేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కాని ఈసారి వినూత్న పద్ధతిలో సముద్ర మార్గం ద్వారా దుండగులు వచ్చి ఈ దుశ్చర్యకు పాల్పడ్డారు. భవిష్యత్తులో ఇటువంటి వాటి మీద ఇతోధికమైన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను. దేశం మొత్తానికి అత్యంత కీలకమైన పార్లమెంట్ భవనం మీద డిసెంబర్ 13, 2001న జరిగిన దాడి మనకు తెలుసు. అక్షరధామం మీద జరిగిన దాడి కూడా తెలుసు. బందీలను ఎంత తీవ్రంగా పట్టుకున్నారో మనకు తెలుసు. ఏ దాడి జరిగినా భారతదేశం మొత్తం ఏకఛాటి మీద నిలబడి ఖండిస్తూ వచ్చారు. ఇప్పుడు కూడా జాతి మొత్తం ఒక్కటై దేశాన్ని రక్షించుకోవాలి. మన బలగాలు చేస్తున్న మహత్తరమైన కృషిని , వారి ప్రాణాలకు తెగించి ఈ దాడులను అరికట్టడానికి చేస్తున్న ప్రయత్నం చూస్తే మనం భారతీయులుగా గర్వపడాలి. అనేకమంది ప్రాణాలు కోల్పోయిన వారున్నారు. వీరోచితంగా పోరాడి ప్రాణాలు అర్పించిన వారిలో అశోక్ కామ్టే, హేమంత్ కర్‌కరే, విజయ్‌సాలాస్కర్, సందీప్, ఉన్ని కృష్ణన్, గజేంద్ర సింగ్‌లాంటి వారున్నారు. మన రాష్ట్రానికి చెందిన యువకులు ముగ్గురుండడం, తెలుగువారు కావడం గర్వకారణం. వరంగల్ జిల్లాకు చెందిన ప్రమోద్‌కాజా, కరీంనగర్‌కు చెందిన అంబేద్కర్ అత్యంత సాహసాన్ని ప్రదర్శించారు. కడప జిల్లా కనసపాడు మండలం బాలామపల్లిలో దస్తగిరిసాహెబ్ ఒకరు. మన రాష్ట్రానికి చెందిన లక్ష్మీనారాయణ అగర్వాల్ ముంబాయి నుండి హైదరాబాద్ రావడానికి రైలు మిస్సవడం వల్ల ప్రాణాలు కోల్పోయాడు.

ఉ. 11.20

విధి బలీయమైందని అంటారు. ట్రైన్ క్యాచ్ చేయడం ఆలస్యమవడంతో ట్రైన్ వెళ్లిపోయింది, ఆయన మరలా వెనక్కు వచ్చి ప్రాణాలను కోల్పోయారు. వారితోబాటే విజయ్‌రావుబాంద్యా, నిజామాబాద్‌కి చెందిన 20 సంవత్సరాల అమీనాబేగం ఈ ఉగ్రవాదుల దుశ్చర్యలకు బలికావడం జరిగింది. మన వాళ్ల కుటుంబాలకు చెందిన ఇద్దరు, ఎవరైతే పనిచేస్తూ అక్కడ మరణించారో, వారి కుటుంబాలకు మూడు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇది సరిపోతుందని కాదు. మనకు ఉన్న ఆవేదన, మనకు ఉన్న సంస్కారం. ఆ కుటుంబాల్లో విషాదం సంభవించినందునే ఇది చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వంఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నది. మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు, వివిధ పార్టీలకు చెందిన వారు, ఈ సంఘటనపై వెంటనే స్పందించి ఖండించడం జరిగింది. ఇవి నీచాతినీచమైన దాడులు. దీంట్లో రెండో అభిప్రాయమే లేదు. ఈ దాడులు, ఈ మతమూ, అ మతమూ అని చూసి చేసినవి కాదు. ఏ మతం వారైనా, వారి కాలికి, కంటికి అడ్డం వచ్చిన వారందర్నీ విచక్షణా రహితంగా కాల్చేశారు. భద్రత విషయమై ఇంటెలిజన్స్ ఫెయిల్యూర్ కొంత ఉందని ప్రధాన మంత్రి గారు మాట్లాడుతూ చెప్పారు. దాన్ని దృష్టిలో పెట్టుకొనే హోం శాఖ మంత్రి శివరాజ్ పాటిల్ కూడా రాజీనామా చేయడం సందర్భోచితంగా ఉంటుంది. భారత ప్రజలము బెంగ పెట్టుకొని, మానసికమైన వేదనతో కాకుండా, కలిసే ఉన్నాము. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ, దేశ క్షేమాన్ని, భద్రతను దృష్టిలో పెట్టుకొన్నప్పుడు మనందరం ఒక్కటే. మనమంతా ఏకతాటిపై ఉంటామనే మాట చెపితే కొంత ఊరట కలుగుతుంది. అందువల్ల ఈ సభలో ఈ ప్రత్యేక తీర్మానాన్ని ప్రవేశపెట్టి మరణించిన వారి కుటుంబాలకు సానుభూతిని, మరణించిన వారి ఆత్మలకు ప్రశాంతతని చేకూరాలని ఆ భగవంతుణ్ణి కోరుతున్నాను. వీరోచితమైన పాత్రను వీర జవానులు పోషించారు. హోటల్లో కాల్పులు, బాంబు దాడులు జరుగుతున్నాయి. మంటలు ఎగిసిపడుతున్నాయి, అప్పుడు హోటల్‌పైకి హెలికాప్టర్ నుండి రోప్ ద్వారా క్రిందకు జవాన్లు దిగుతున్న సంఘటనను టీవీల్లో చూసిన

ప్పుడుల వారు అగ్నిలోకి దూకడమే తప్పు, ప్రాణ భీతి ఉన్న వారు అటువంటి సాహసం చేయలేరు. మన సైన్యం అటువంటి వీరోచితమైన పాత్రను పోషించినందుకు అభినందిస్తున్నాను. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ : అధ్యక్షా, ముంబాయిలో జరిగిన ఉగ్రవాద దాడిని దేశంలో ఉన్న మొత్తంభారత ప్రజానీకం ఖండించాల్సిన అవసరం ఉంది. ఇంతకు ముందు కూడా హైదరాబాద్‌లో, అలహాబాద్‌లో, ఢిల్లీలో దాడులు జరిగాయి. అవి ఒక ఎత్తు. ప్రత్యేకంగా ఈ దాడి దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని, దేశ ఆర్థిక వ్యవస్థను విచ్ఛిన్నం చేయాలన్న పట్టుదలతో చేయడం జరిగింది. సముద్రంలోని గస్తీ దళాలను తప్పించుకొని, దేశంలో చొరబడి, దేశ విచ్ఛిన్నతకు పాటుపడుతున్నారన్న విషయాన్ని గమనించాలి. ఈ దాడులను అందరం ఖండించాల్సిన అవసరం ఉంది. 60 గంటల ఆపరేషన్‌లో పోలీసులు, ఆర్మీ పర్సనల్ ఎంతో ధైర్యంతో పోరాటం చేశారు. ఇది బాంగ్లాదేశ్‌తోనో, చైనాతోనో, పాకిస్థాన్‌తోనో జరిగిన దాడి కాదు. ఈ దాడిలో వీరోచితంగా పోరాడి హోటల్లోని ప్రజలందర్నీ కాపాడి, వారంతట వారు వీర సైనికులుగా మరణించిన సందర్భాన్ని గుర్తు చేసుకోవాలి. ఈ సంఘటనలో మన రాష్ట్రం వారు కూడా చనిపోయారు. అధ్యక్షా, నేను రోజూ స్పీచ్ థెరపీ చేయించుకొంటాను. నా ముందు మూడు పుస్తకాలు పెట్టుకొన్నాను. ఒక పుస్తకం పేరు జనులు, మహాజనులు, రెండు, నరావతారం, మూడవది, మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర. మా డాక్టర్ ప్రేమ్‌నాథ్ గారు ఈ మూడు పుస్తకాలను చదివిస్తుంటారు. మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర ను ఆయన ఆరు మాసాల నుండి చదువుతున్నాడు. ఆయన మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర చదివి చలించిపోయి ఇదా ఇస్లామ్ అని అన్నాడు. చోటా మహమ్మద్ ప్రవక్త అక్కడ ప్రసంగం చేస్తుంటే, అక్కడ ఉన్న జనం హేళన చేశారు. ఇన్‌సల్ట్ చేశారు. ఈయన భగవంతుణ్ణి ప్రార్థన చేశాడు. ఈయన ఇట్లా చేస్తున్నాడు, నాకు లెక్కలేదు. దైవదూత వస్తాడు. ఆయన అంటాడు, మహమ్మద్ కావాలంటే, పట్టణంలో రెండు కొండలు ఉన్నాయి వాటిని ఏకం చేస్తాను, అప్పుడు ఇక్కడ జనమంతా చనిపోతారు. నీకు ఇష్టమా అని ఆయన అడుగుతాడు. అప్పుడు మహమ్మద్ ప్రవక్త నాకు ఇష్టం లేదని చెపుతారు. ఒక ప్రాణం కూడా చనిపోరాదు. వీరు మారాలి, వీరి సంతానం మారాలి, సన్మార్గంలో ప్రయాణం చేయాలన్న మహత్తర ఉద్దేశ్యాన్ని మహమ్మద్ ప్రవక్త చెపుతాడు. ఇస్లామ్ పేరుతో ఉగ్రవాదం చేస్తున్నామని చెపుతున్న ఉగ్రవాదులకు ఇస్లాంతో సంబంధం లేదు. మానవులతో సంబంధం లేదు. ఈ ఉగ్రవాదులు చేసే చర్యలు మానవ కళ్యాణానికి విఘాతం చేసే చర్యఅని అభివర్ణిస్తున్నాను. ఇటువంటి చర్యలకు పాల్పడే వారెవరు? అసలు తాలీబాన్లను నిలబెట్టింది ఎవరు? వారికి ఆయుధాలను సమకూర్చింది ఎవరు? వారిని ప్రాంప్ట్ చేసింది ఎవరు? అమెరికా సామ్రాజ్యవాదులని అందరికీ తెలుసు. రాజకియం చేసింది వాళ్లు. అప్పుడు ఉన్న అధ్యక్షుడు హబీబుల్లాను హత మార్చింది ఎవరు? అమెరికా సామ్రాజ్య వాద ఏజంట్లైన తాలీబాన్‌లు, బిన్‌లాడెన్ ముఠా. లాడెన్‌కి ఎవరు సపోర్ట్ చేశారు. ఈ కుట్రలో వారి భాగం ఉన్న సంగతి తెలుసుకోవాలి. 1992వ సంవత్సరం డిసెంబరు 6వ తేదీన బాబ్రీ మసీదును కూల్చేశారు.

ఉ. 11.30

అసెంబ్లీ లో రెండున్నర గంటలపాటు నేను మాట్లాడాను. పువ్వాడ నాగేశ్వర రావు గారూ, వారు కూల్చింది మసీదు గోడలు కాదు. వందలు వేల శతాబ్దాల నుంచి నిర్మాణం అవుతున్న భారత దేశ సమాజ నీతిని వాళ్లు వేళ్లు నరికారని ఆ సభలో నేను చెప్పాను. అశోకుడికి పేరు మీద మనం జాతీయ జెండాలో అశోక చక్రాన్ని పెట్టాము. అక్కడ మనం సర్వ మతాలు ఏకం, సర్వ ధర్మాలూ ఏకం అన్న దానిని దృష్టిలో పెట్టుకున్నాము. దాని ప్రకారంగానే రాజ్యాంగాన్ని మనం రాసుకున్నాము. కాని మనం రాసుకున్న కానిస్టిట్యూషనల్ గోడలను వారు తగులబెట్టారు. దీని వల్ల మనం భవిష్యత్తులో నష్టం పొందుతామని గుర్తుపెట్టుకోవాలి. ఈ సమయంలో ఒక

విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసలు ఈ ఉగ్రవాదం వల్ల నష్ట పోయింది ఎవరు? మన మహాత్మా గాంధి, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహా నాయకులు పోయారు. కాబట్టి, మనం అందరం ఈ ఉగ్రవాదం మీద పోరాటం చేయాలి. ఇందులో ఈ పార్టీ, ఆ పార్టీ అని కాదు. ఇది నీది నాది అని అనుకోకుండా అందరూ కలసి పోరాటం చేయాలి. ఉగ్రవాదాన్ని నశింపజేయాలి. అలా నశింపజేసి భారత దేశాన్ని రక్షించుకోవలసిన అవసరం మనందరి మీదా ఎంతైనా వుందని మనవి చేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, హేట్స్ ఆఫ్ టు ఇండియన్ జవాన్స్ . భారతీయ జవానులు ప్రపంచంలో ఎవరికీ కూడా తీసిపోరని మన కమెండోలు ఈ నాడు ఋజువు చేశారు. ఒక చారిత్రాత్మకమైన యుద్ధం ఇది. భారత దేశం మీద ఉగ్రవాదులు జరుపుతున్నటువంటి యుద్ధం యిది. ముఖ్యంగా అమెరికా ఇంగ్లాండుల మీద ఉగ్రవాదులు జరిపినటువంటి దాడులు ఏ విధంగా వున్నాయో , ఆ దాడులను పోలినటువంటి దాడే ఈ రోజు మన భారత దేశంలో ఆర్థిక రాజధాని అయిన ముంబై పైన జరిగిన దాడి అని మనందరికీ చాలా స్పష్టంగా కనిపిస్తోంది.

ఈ నాడు ఈ ఉగ్రవాదం విపరీతంగా పెరగడంతో, ఎప్పుడు ఏ రాష్ట్రంలో, ఏ ప్రాంతంలో ఏమి జరుగుతుందో తెలియనటువంటి భయాందోళనలు దేశ ప్రజలలో పాతుకుపోయాయి. ప్రజలలో ఎవరికి ,ఎక్కడ ఏమి జరుగుతుందో అనేటువంటి అనుమానాలు ఎక్కువై పోయాయి.

ఈ రోజు ఉగ్రవాదం అనేక రకాలుగా విజృంభించి , ఈ దేశంలో సుమారుగా 15 లేక 16 రాష్ట్రాలలో దాడులు నిర్వహించబడ్డాయి. దరిదాపుగా ఈ రోజు అన్ని రాష్ట్రాలలో కూడా ఉగ్రవాదం పంజా విప్పింది. వీటిని చూస్తే మనకు గతంలో జరిగిన ఆత్మాహుతి దాడులు కూడా కనిపిస్తాయి. భారత్ వారికి శత్రువు అనే భావంతో లష్కరే తోయిబా – వారు ' పరిశుద్ధుల సైన్యం ' అని పేరు పెట్టుకున్నారు. వారికి ఒకే ఒక్క భావన వుంది. పాకిస్తానుకు భారత దేశం శత్రువు అనే భావం వారికి వుంది. అందువల్ల ఈవేళ వారు ఈ విధంగా విజృ ంభించడం జరుగుతోంది. మరి పాకిస్తాన్ ప్రభుత్వం కూడా ఈ రెండు మూడు రోజులుగా ఏ విధంగా వారి వైఖరిని మార్చారో కూడా మనకు చాలా స్పష్టంగా కనిపిస్తోంది.

కాశ్మీరులో జరిగిన నరమేధంలో ఉగ్రవాదులు 35 మందిని బలిపెట్టుకోవడం జరిగింది. ఢిల్లీ ఎర్రకోటపై జరిగిన దాడి మనం ఎప్పటికీ మరచిపోలేనిది. అలాగే భారత పార్లమెంటుపై జరిగిన దాడి, అయోధ్యలో రామాలయంపై జరిగిన దాడి, ముంబయ్ సబర్బన్ హౌస్‌లోని ట్రైన్స్‌లో సుమారు 19 నిమిషాలలో 7 చోట్ల జరిగిన పేలుళ్ల సంఘటనలలో సుమారు 290 మంది మృతి చెందారు. 439 మందికి గాయాలు కావడం జరిగింది. ఇవన్నీ మనం మరచిపోలేని సంఘటనలు. కోయంబత్తూరు బాంబ్ బ్లాస్ట్ కేసులో 60 మంది మృతి చెందడం జరిగింది. ముంబయిలో 1993లో పేలుళ్లు జరిగాయి. మళ్లీ ఇప్పుడు మరొకసారి జరిగాయి. ఈ నాలుగు సంవత్సరాలలో 21 సంఘటనలు జరిగాయి. అందులో 879 మంది మృతి చెందారు. 2,232 మంది క్షతగాత్రులయ్యారు. చివరికి మంత్రి గారు చెప్పినట్లు ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా లుంబినీ పార్కు, గోకుల్ ఛాట్, మక్కా మసీద్ వద్ద జరిగిన సంఘటనలలో 41 మంది మృతి చెందడం జరిగింది.

ఈ రోజు ఇవన్నీ మనం గమనించినట్లైతే, ఎవరైనా సరే ఎక్కడ సినిమాకు వెళదామన్నా, జనసాంద్రత వున్నటువంటి బజారుకు వెడదామన్నా సరే, ఎక్కడికి వెళ్లినా సరే తిరిగి ఇంటికి, వెనుకకు వస్తామా రామా అన్న పరిస్థితి కనపడుతున్నది.

ఇందిరా గాంధీ చంపినటువంటి ఉగ్రవాదులను శిక్షించడానికి రెండు దశాబ్దాల కాలం పట్టింది. ఉగ్రవాదులను శిక్షించడానికి ఎందుకింత సమయం పడుతోంది? మొన్న మనం టి.వి.లో చూడటం జరిగింది. అందులో ఒక కమెండో విధంగా చెప్పాడు. 'పార్లమెంటు మీద దాడి చేసిన సంఘటనలో పాల్గొన్న ఒక ముద్దాయిని పట్టుకున్నప్పటికీ, ఈవేళ్టి వరకూ కూడా, కోర్టు శిక్షించ వలసిందిగా నిర్ణయించినప్పటికీ కూడా భారత ప్రభుత్వం ఆ ముద్దాయికి ఉరిశిక్ష వేయలేదు అంటే ఇక మేం యుద్ధాలు చేసి ప్రయోజనం ఏమి వుంది' అని కమెండో అన్నాడు. దానిని కూడా మనం ఆలోచించవలసిన సమయం ఇప్పుడు వచ్చింది. అందుకే కాబోలు ఉగ్రవాదులు ఎలాగైతే దొరికిన వారిని దొరికినట్లుగా చంపివేయవలసిందిగా ఆదేశాలు ఇచ్చి, ముంబాయిలో చంపివేయ డం జరిగిందో , అలాగే మన కమెండోలు కూడా వీరిని బ్రతకనిస్తే వీరు బతికే వుంటారు, వీరిని శిక్షించే ప్రభుత్వాలు వుండవు అనే ఉద్దేశ్యంతో దొరికిన వారిని దొరికినట్లుగానే కమెండోలు కూడా చంపివేయడం జరిగింది.

మనం కేవలం అసెంబ్లీలోఒక తీర్మానం పాస్ చేయడం జరిగింది. మండలిలో ఒక తీర్మానం పాస్ చేయడం జరిగింది. అక్కడున్నటువంటి అబ్దుల్ రజాక్ మదనీని విడిచిపెట్టాలి అనేటువంటి ఒక తీర్మానాన్ని, అన్ని పార్టీల వారూ కలసి ఆ నాడు పాస్ చేయడం జరిగింది. ఈ విధంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉగ్రవాదానికి ఏదో ఒక విధంగా రక్షణ అన్నది , ప్రత్యక్షంగానో, పరోక్షంగానో చేస్తున్నామా అన్నది మనం ఆలోచించాల్సిన విషయం. ఏ పార్టీలు ప్రభుత్వంలో వున్నప్పటికీ, జరిగేటువంటి కార్యక్రమాలను ఏ రకంగా, ఏ విధంగా నిరోధించాలన్న విషయంపై, ఉగ్రవాదులను శిక్షించాలన్న విషయాలపై దృష్టి పెట్ట వలసిన అవసరం ఎంతైనా వుంది.

ఈ రోజు జాతీయ భద్రతా దళ కమెండోలు చాలా అద్భుతంగా యాక్టు చేయడం జరిగింది. ఇప్పుడు ముంబైలో జరిగిన సంఘటనలో సుమారు 60 గంటల పాటు జరిగిన పోరాటంలో కమెండోలు , పోలీసులు 20 మంది చనిపోతే, అమెరికా, బ్రిటన్, ఇజ్రాయిల్ నుంచి వచ్చిన విదేశీయులు 22 మంది బలైపోయారు. భారత పౌరులు 141 మంది బలైపోయారు. మొత్తం 183 మంది ఈ సంఘటనలో చనిపోవడం, 283 మంది గాయపడటం జరిగింది. సుమారు రూ. 5 వేల కోట్లు నష్టం జరిగింది. ఓబరాయ్, తాజ్, నారీమన్ పాయింట్ హోటెల్సులో చిక్కిన 610 మందిని కూడా మన కమెండోలు అద్భుతంగా పోరాటం చేయడం ద్వారా ఉగ్రవాదుల నుంచి ఆ 610 మందిని రక్షించడం జరిగింది.

అయితే, ఈ సందర్భంలో మన మంత్రి రోశయ్య గారు ఇందాక చెప్పారు. ఇందులో మన తెలుగు వారు కూడా ముగ్గురు వున్నారని, మూడు పేర్లు తెలుగు వారివి వచ్చాయని చెప్పారు. ఒకరు బందిగ ప్రమోద్, ఆ కమెండో వరంగల్‌కు చెందిన వ్యక్తి. అతని తండ్రి ఉపాధ్యాయుడు.

11.40

రెండవది అంబేత్కర్, కరీంనగర్‌కి చెందినటువంటి వ్యక్తి, వీళ్లిద్దరు కూడా స్పెషన్ యాక్షన్ గ్రూప్‌లో పనిచేస్తున్నట్లుగా తెలుస్తుంది. అదేవిధంగా ఇప్పుడు మూడవ పేరు కూడా వారు చెప్పడం జరిగింది, అది మా దృ ష్టికి రాలేదు. దస్తగిరి సాహెబ్ అనే వారు కూడా ఆంధ్ర ప్రదేశ్‌కి చెందిన వారేనని చెప్పడం జరిగింది. సార్ తమ ద్వారా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ రాష్ట్ర ప్రభుత్వం అక్కడ చనిపోయన పోలీసులకొక్కొక్కరికి రూ.25 లక్షల చొప్పున ఇవ్వడం జరిగింది. ఇక్కడ కూడా చనిపోయిన వారికి రూ.3 లక్షల చొప్పున ఇస్తున్నామన్నారు. చనిపోయిన వారికనే కాదు, వీరోచితంగా పోరాడి ఈ భారత దేశంలో జరిగినటువంటి పోరాటంలో భాగస్వాములై, ఆంధ్రప్రదేశ్‌కి గౌరవాన్ని ఖ్యాతిని తెచ్చినటువంటి ఈ ముగ్గురూ లేదా ఇందులో మరెవరైనా ఉన్నట్లయితే, వారిని కూడా ప్రోత్సహించే విధంగా, వారు ముగ్గురికి కూడా నగదు బహుమతులు కనీసం రూ.10 లక్షల చొప్పున

మరియు హైదరాబాద్‌లో ఒక హౌస్ సైట్‌ని ఇవ్వడానికి ప్రభుత్వం ఆలోచన చేయాల్సిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ఈ సైనికులు, నైతిక మద్దతుగా మమ్మల్ని మా రాష్ట్రప్రభుత్వం గౌరవించిందని, వారు గర్వపడేవిధంగా ఆ కార్యక్రమాన్ని కూడా చేపట్టమని కోరుతున్నాను.

అదేవిధంగా, నేషనల్ సెక్యూరిటీ గార్డ్స్ ఏవిధంగా ఉన్నాయో మొన్నే చదివాను. దీని మీద ముఖ్యమంత్రిగారు కూడా ఒక మీటింగ్ పెట్టారు. రాష్ట్ర స్థాయిలో స్టేట్ సెక్యూరిటీ గార్డ్స్‌ని ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. అయితే దాని ప్రకారంగానే, ఇక్కడ రాష్ట్ర స్థాయిలో కూడా ఏర్పాటుచేయడానికి నిన్న రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్‌లో తీర్మానం చేసిందని చెప్పారు. ఇందులో గ్రేహౌడ్స్ ఆధ్వార్యంలో ఇవి జరుగుతాయని చెప్పడం జరిగింది. దీని విషయంలో మా తాలూకు సలహా ఏమిటంటే, మెరైన్ సెక్యూరిటీ ఫోర్స్ ఒకటి, స్టేట్ సెక్యూరిటీ గార్డ్స్‌ని రెండు రకాలు పెడతామని చెప్పడం జరిగింది. రెండింటికీ కూడా డిఐజిని అధికారిగా పెడతామని వారు చెప్పడం జరిగింది. డిఐజీ తాలూకా అధికారిగా ఉండడం అనేది స్టేటస్ సరిపోదని మా అభిప్రాయం. అఫీషియల్‌గా దానిని డిఐజీ స్థాయి కాకుండా, దాని స్టేటస్‌ని పెంచవలసిన అవసరం ఉంది. దానికి కూడా డిజీపీ స్థాయిలోనే ఒక ఉన్నతాధికారి ఉండాల్సిన అవసరం ఉంది.

శ్రీ కె.జానారెడ్డి: అధ్యక్షా, వీరభద్రరావుగారు, ఈ విషయంలో ఎటువంటిదీ చెప్పలేదు, ఏ నిర్ణయం తీసుకోలేదు, అధ్యయనం జరుగుతున్నది.

MR. CHAIRMAN: Let us associate our feelings with victims more on that.

శ్రీ దాడి వీరభద్రరావు: సంబంధిత మంత్రిగారు క్లారిఫికేషన్ ఇచ్చినారు. సదరు విషయంలో ఇంకా నిర్ణయం తీసుకోలేదు, ఆలోచన చేస్తున్నామని చెప్పడం జరిగింది, చాలా సంతోషం. కాని, ఇది చేయాల్సిన అవసరం కూడా ఉంది. ఇక్కడ భయంకరమైన పరిస్థితులు నెలకొనడమనేది జరిగింది, కాబట్టి, ఈ ఫోర్సెస్‌ని పెడితేనేతప్పా సదరు సమస్యలు పరిష్కార కావు. మనకు తీరప్రాంతం కూడా చాలా ఎక్కువగా ఉన్నది. భారత దేశం మొత్తం మీద ఉన్న తీర ప్రాంతంలో కంటే, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న తీర ప్రాంతం చాలా ఎక్కువగా ఉంది. సుమారుగా 8 వేల కిలోమీటర్ల తీర ప్రాంతం భారత దేశంలో ఉంటే, ఆంధ్రప్రదేశ్‌లో 9 వందల 54 కిలోమీటర్ల తీర ప్రాంతం ఉంది. ఈ తీర ప్రాంతంలో కూడా భద్రత అనేది కరువైయ్యింది. కాబట్టి, వీటన్నింటికీ మెరైన్ ఫోర్సెస్‌ని పెట్టాల్సిన అవసరం ఉంది. ఇవ్వాళ, ప్రైవేటు ఫోర్సెస్ కూడా తీర ప్రాంతంలో వస్తున్నాయి. అవి మన కంట్రోల్‌లో లేనటువంటి పరిస్థితులు ఉన్నాయి. మొన్న ప్రభుత్వం నుంచి కూడా ఏదో ఒక ప్రకటన వచ్చింది. విశాఖపట్నానికి కూడా ఈ ఆపద వచ్చేటువంటి పరిస్థితి ఉందనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కాబట్టి, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని మనం ఈ సెక్యూరిటీని పెంచడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. అన్ని రకాలుగా కూడా తీర ప్రాంతం కానివ్వండి, పట్టణ ప్రాంతం కానివ్వండి, నగర ప్రాంతం కానివ్వండి వీటన్నింటిలో కూడా జనసాంద్రత ఉండే పరిస్థితులలో, ఈ రాష్ట్ర ప్రభుత్వం కూడా, కేంద్ర ప్రభుత్వం తాలుకు సహాయంతో రక్షణను పెంచాల్సిన అవసరం ఉందని, తెలియపరుస్తూ, మరి ఈ సంఘటనలో చనిపోయిన పోలీసులు మరియు మిగిలిన ప్రజలు, ఎవరైతే ఉన్నారో, వారందరికీ కూడా తెలుగుదేశం పార్టీ తరపున మా తీవ్రమైన ప్రగాఢ సంతాపాన్ని తెలియపరుస్తున్నాము. ముఖ్యంగా, తీవ్రవాద నిరోధక బృందం అధిపతి అయిన హేమంత్ కర్‌కరే, ఎన్ఎస్‌జి మేజర్ సందీప్ ఉన్ని కృష్ణన్, హవల్‌దార్ గజేంద్ర సింగ్, ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ విజయ్ సాలస్కర్, మొదలైన

కమాండోలందరికీ కూడా, ప్రత్యేకమైన నివాళులను అర్పిస్తూ, వారి తాలూకు కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని తెలియపరుస్తూ, భగవంతుడు మరణించిన వారి ఆత్మలకు శాంతి చేకూర్చాల్సిందిగా ప్రార్థిస్తున్నాం.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: అధ్యక్షా, భారతదేశం యొక్క ఆర్థిక రాజధాని ముంబాయి పై జరిగినటువంటి దాడి, ఒక పథకం ప్రకారం జరిగిన దాడి. చాలా రోజుల నుంచి ఈ దాడి చేయడానికి కావలసిన ఏర్పాట్లు చేసుకున్నారని, కావలసిన ఆర్‌డిఎక్స్ సంపాధించారని, కరాచీ నుంచి బయలుదేరారని, ముంబాయి రావడానికి మన కోస్ట్‌గార్డులను చంపి, వారి చిన్నపాటి పడవులను ఉపయోగించుకొని, తీరానికి చేరారని విన్నాం. ఇంత ఘాతుకమైన చర్యలలో ఐఎస్ఐ వాళ్ల పాత్ర ఆల్‌ఖైద పాత్ర ఎంత? ఇంకా ఇతరులు ఏమిటి? తప్పకుండా ఆలోచించాల్సిందే. కాని, ఈ దాడిని ముక్తకఠంతో మనం ఖండించాలి. గౌరవ మంత్రివర్యులు శ్రీ కె.రోశయ్యగారు అడిగినట్లు ఈ దేశ ం యావత్తు అకేషన్‌గా రైజ్ అవ్వాలి. రాజకీయ బేదాభిప్రాయాలు గాని, మతపరమైన, కుల పరమైన భేధాభిప్రాయాలు కాని ఇందులో రావడానికి వీలులేదు. ముక్తకంఠంతో భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని మన సార్వభౌమత్వాన్ని కాపాడడానికి, ఒక మాటతోనే శత్రువర్గాలకి భయోత్పాతం కలిగేవిధంగా, మన చర్యలు ఉండాలి. అటువంటి చర్యలను ప్రభుత్వం ఏవిధంగా తీసుకున్నాకూడా మా వైపు నుంచి బలపరచాలనే ధోరణితోనే మేము ఉన్నాం. అధ్యక్షా, ఈ దాడిని ఖండిస్తున్నాం. ఇందులో అమాయకులైన వాళ్లు చనిపోయారు. వీరోచితంగా దెబ్బలాడి, మన కమాండోలు, మన పోలీసులు చనిపోయారు. రక్షించడానికి ప్రయత్నం చేసిన జవాన్లందరినీ కూడా భారతదేశం యొక్క ఔన్నత్యాన్ని చివరకు కాపాడారు. వారిని గౌరవిద్దాం. అమాయకులైన విదేశీ పౌరులు కూడా ప్రాణాలు పోగొట్టుకున్నారు. వారి గురించి కూడా మనం విచారం వ్యక్తం చేస్తున్నాం. ఇప్పటికీ కూడా మనం ఆలోచన చేసి, దాడి వెనుక ఉన్న కుట్రను బహిర్గతం చేయలేకపోతే, భవిష్యత్తులో ఇంకా ఎక్కువ నష్టాలు జరుగుతాయి.

ఎందుకంటే, ఈ ఉగ్రవాదం అనేది పదేపదే కొన్ని సంవత్సరాలపాటు పెంచి పోషించబడింది. కారణం ఎవరైనా కానివ్వండి. మనమెంత తోడ్పాడ్డాం, పరిస్థితులు ఎంతో తోడ్పడ్డాయి, కారణాలేవైనా వదిలేయండి. అన్నిచోట్ల జరిగినాయి. జైపూర్‌లో, ఢిల్లీలో, కాన్పూర్‌లో, గౌహతిలో, హైదరాబాద్‌లో, మొన్న బెంగుళూరులో కూడా జరిగాయి. నాకు తెలిసినంతవరకూ సౌత్‌లో చెన్నైలో తప్ప అన్ని కేంద్రాలలో ఈ బాంబు దాడుల ద్వారా ఉగ్రవాదులు వారి పాత్రను పోషిస్తున్నారు. భయోత్పాతాన్ని సృష్టిస్తున్నారు. భారతదేశంలో అస్థిరత్వాన్ని సృ ష్టించడం వారి ధ్యేయం. భారతదేశంలో ప్రజాస్వామ్యం ఉండడం వారికి ఇష్టంలేదు. భిన్నమతాల భారతదేశం ఐక్యంగా ఉండడం వారికి ఇష్టంలేదు. దీంట్లో చిచ్చుపెట్టడం వారి ధ్యేయం. అందుకని, వారి ఎడల మనం కఠినత్వంతో కూడిన, వైఖరిని అవలంభించాలి. ఎంతైతే మన జవాన్లను, మన దేశాన్ని ప్రేమించుకుంటామో, అదేవిధంగా, ఎవరైతే దాడి చేసారో, వాళ్ల అంతు చివరివరకూ మనం చూడాలి, కనిపెట్టాలి. నేను ఈ సందర్భంగా గుర్తుకోసమే చెపుతున్నాను. మన హౌస్ ద్వారా కూడా ఇతర అత్యున్నత స్థానాలలో ఉన్నవారికి తెలియజేయాలి. మన పార్లమెంట్ మీద దాడి జరిగినదాంట్లో, ఇంకా మీనమేషాలు లెక్కపెడుతూ, ఏమిద్దాము, క్షమాభిక్షలిద్దామా అని సుప్రీంకోర్టు రెండుసార్లు తిరస్కరించి ఉరిశిక్ష వేయమన్నది. ఎవరికోసం మనం అగుతున్నాం. అందరికీ ధైర్యం కావాలి. అట్లాగే ఇతర చోట్ల జరిగిన ఘటనల విషయంలో, బయటపడినటువంటి వారిని, శిక్షించే విషయంలో కూడా చాలా పకడ్బంధీగా ఉండాల్సిందే, ఇందులో ఎవరు, ఎవరి ప్రేరేపితం, ఎవరు ఏ దేశం ద్వారా ఇక్కడికి వచ్చినా సరే, మనం దీనిని చివరిదాకా చూడాల్సిందే, యుద్ధంచేయమని అనడం లేదు. ఏదో ఆ ఘటన జరిగిపోయిందిలే అని, క్షమాబిక్షలు పెట్టడం కాదు. ఎందుకంటే, మన శివరాజ్ పాటిల్ గారు మోరల్ రస్పాన్స్‌బిలిటీతో రాజీనామా ఇచ్చినారు. గౌరవ లాల్ బహదూర్ శాస్త్రీ గారిని, అలాగే సంజీవరెడ్డిగారిని కూడా హైకోరు చిన్నచిన్న స్ట్రిక్చర్స్ పాస్ చేస్తే, రాజీనామాలిచ్చిన సందర్భాలు ఉన్నతమైనవి కాబట్టి, ఆనందిద్దాం, సంతోషిద్దాం.

శ్రీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి: సంజీవరెడ్డిగారికి సంబంధించి స్ట్రిక్చర్స్ పాస్ చేయలేదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు: గోవర్ధన్ రెడ్డిగారు నాకు తెలుసు కదండి. నేను కూడా చదివాను, వారి అత్యున్నమైన విధానాన్ని గౌరవిస్తూనే, వారిని ప్రేమిస్తూనే సంజీవరెడ్డిగారిని రిఫర్ చేస్తున్నాను, కించపరచడానికి కాదు.

ఉ. 11.50

మిస్టర్ ఛైర్మన్: సంతాప తీర్మానంలో we are expressing our feelings.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: అధ్యక్షా, నేను ఈ సందర్భంగా వారు రాజీనామా ఇవ్వడం గురించి మాట్లాడుతున్నాను. రాజీనామా చేసిన తర్వాత ఎవరోఒకళ్లు మళ్లీ మంత్రి అవుతారు ఇంతకాలం ఆగవలసిన అవసరం కూడా లేదు. లాస్ట్ టైమే ఈ ఘటన జరిగిన తర్వాత చర్చలలో అంతా ఈ విషయం అడుగుతున్నారు. అలా అడిగించుకోవలసిన అవసరం లేదు. Somebody has to take some moral responsibility. అయితే అంత మాత్రం చేత ఈ ప్రభుత్వం పోవాలి లేకపోతే అందరు రాజీనామా ఇవ్వాలి అంటే వారు రాజీనామా ఇచ్చి ఏం చేయాలండి? దీన్ని ధైర్యంగా, ఐక్యంగా ఫేస్ చేయాలి. ఇందులో రాజకీయాలుంటే తర్వాత చూసుకుందాం. భారత దేశానికి చాలా పెద్ద కుదుపు వచ్చింది. పదే పదే ఈ రకమైన సంఘటనలు జరుగుతున్నాయి. ఈ యొక్క ఉగ్రవాదుల దాడులు ముంబైలో జరిగినా, ఢిల్లీలో జరిగినా ఎక్కడ జరిగినా కూడా క్షమించకుండా, వేళ్లు ఎక్కడున్నాయో వాటిని పెకిలించడానికి చూడాలి. అంతర్జాతీయంగా ఎవరో బలపరుస్తుంటే వారు లిప్ సింపతీగా ఏదో చెబుతున్నారు. అందరం కలిసి ఉగ్రవాదాన్ని కంట్రోల్ చేయాలంటే కంట్రోల్ చేయాలేమా?

నా ఉద్దేశ్యం ప్రకారం అమెరికాలో సెప్టెంబర్ 11వ తేదీన జరిగిన సంఘటన తర్వాత గడచిన తొమ్మిది సంవత్సరాలలో మళ్లీ అటువంటి సంఘటనలకు అవకాశం ఇచ్చారా? సముద్ర నౌకాయానం ద్వారా ఉగ్రవాదులు ఎవరూ మన దేశంలోనికి ప్రవేశించరని మనం అనుకున్నట్లుగానే అమెరికా వారు కూడా అనుకున్నారు. రతన్ టాటా గారికి కూడా రెండు మూడు రోజుల ముందే ఉగ్రవాదులు బ్యాక్‌డోర్ నుంచి వస్తున్నారేమోనని అనుమానం వచ్చిందని చెబుతున్నారు కదా? హోటల్ మేనేజ్‌మెంట్ వాళ్లు కూడా మాకు రెండు మూడు రోజుల నుంచి వార్నింగ్‌లు వస్తున్నాయని కూడా చెప్పారు. అవి ఏం వార్నింగులు, ఎలా అమలు జరుపుతామని చెప్పారు? మన ప్రధాన మంత్రిగారే he himself said ఇందులో మన నిఘా వైఫల్యం ఉందని లేకపోతే ఉగ్రవాదులు మన దేశంలోకి ఎట్లా ప్రవేశిస్తారండి? How it is possible? అందుకని ఏమైనా సరే ఆత్మ విమర్శ చేసుకోవాలి, ధైర్యంగా, ఐక్యంగా మనమందరం ముందుకు పోవాలి. ఉగ్రవాదాన్ని పూర్తిగా తొలగించడానికి, అణచడానికి మన సర్వ శక్తులు ప్రభుత్వానికి కట్టబెట్టడానికి, మనమంతా ఐక్యంగా ఉండాలి. ఈ సందర్భంగా సంఘీభావాన్ని తెలియజేస్తూ, ప్రభుత్వం ఇటువంటి చర్యల పట్ల మరింత కఠినంగా వ్యవహరించాలని కోరుతున్నాను. మరణించిన వాళ్లకు శ్రద్ధాంజలి ఘటిస్తూ, వీరోచితంగా పోరాడిన మన జవానులు లేదా కమాండోలకు మరొక్కసారి నా రెడ్ సెల్యూట్ చేస్తూ మీద్వారా నేను సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు: అధ్యక్షా, ముంబైలో జరిగినటువంటి ఉగ్రవాదుల యొక్క దాడి చాలా తీవ్రమైంది. ఇది కేవలం ముంబై మీదనే కాదు మొత్తం భారతదేశ జాతి మీదనే దాడిగా భావించాల్సిన అవసరం ఉంది. నేను ఆ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆ దాడిలో సుమారు 187 మంది అమాయకులు చనిపోయారు. అదే విధంగా ముఖ్యమైనటువంటి అధికారులు ఏటియస్ అధిపతి హేమంత్ కర్కరే, ఎన్.ఎస్.జి అధిపతి మేజర్

ఉన్ని కృష్ణన్, హవల్దార్ గజేంద్రసింగ్ అదే విధంగా మన రాష్ట్రంలో కూడా ముగ్గురు ముఖ్యమైనటువంటి వాళ్లు చనిపోయారు. కమాండోలు గాని, పోలీసులు గాని మొత్తం ఇరవై మంది చనిపోవడం జరిగింది. ఇది చాలా బాధాకరమైనటువంటి విషయం. అసలు సాధారణమైనటువంటి ప్రజలు చనిపోవడం దానికి దేశ ప్రజలు సంతాపాన్ని తెలియజేశారు. అంతకన్నా రెట్టింపుగా ఇరవై మంది ఉన్నతమైనటువంటి అధికారులు చనిపోయిన దాన్ని మాత్రం జీర్ణించుకోవడం లేదు. పది మంది ఉగ్రవాదులు ఈ దేశం మీద పడి ఇంత స్వైర విహారం చేస్తే ఆ పది మందిని చంపడానికి, ఆ దాడిని నిరోధించడానికి ఈ దేశ ప్రజల ప్రయోజనాలు కాపాడే ముఖ్యమైనటువంటి అధికారులు చనిపోవడం అనేది చాలా బాధాకరమైన విషయం. అందుకని ప్రజలు దీనికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది. ఈ అమర జవానులు మన దేశం కోసం చాలా త్యాగాలు చేశారు. వారికి ఘనమైన నివాళులు అర్పించాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. అయితే ఈ దాడులు జరిగినప్పుడే హడావిడి చేయడం, దాడుల తర్వాత యాదావిధిగా మన కార్యక్రమాలు కొనసాగడం అనేది జరుగుతోంది. ఇది చాలా బాధాకరమైన విషయం .

గతంలో మన దగ్గర కూడా లుంబినీ పార్క్ గాని, గోకుల్ చాట్ గాని లేక మక్కా మసీదు మీద కూడా దాడులు జరిగాయి. దాడులు జరిగిన దగ్గరి నుంచి ఒక వారం రోజులు పోలీసు యంత్రాంగం వాళ్లు ఎక్కడికక్కడ వాహనాలను ఆపడం, పరీక్షించడం వంటివి చాలా హడావిడి చేస్తారు . తర్వాత రెండు మూడు నెలలకు మళ్లీ మర్చిపోతారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్లు ఉంటే దాని వలన ఏం ప్రయోజనం అధ్యక్షా? ఇప్పటి వరకు కూడా మీరు నేరస్థుల మీద చర్యలు తీసుకోలేదు. నేరస్థులు ఎవరు, ఎక్కడ అనేది ఐడెంటిఫై చేసింది లేదు . మరి ఈ విధమైనటువంటి చర్యలు ఉంటే, నష్టం జరిగిన తర్వాత బాధ పడటం, దాన్ని రాజకీయాలు చేసుకోవడం వంటిది న్యాయమైనది కాదు. సంఘటనలు జరుగకుండా వారు ఏం చేయాలి, ఏ విధమైన చర్యలు తీసుకోవాలి అనేది మాత్రం సీరియస్‌గా ఆలోచించాల్సిన అవసరం ఉన్నది. ఇంకొక విషయం అధ్యక్షా తాజ్ హోటల్‌లో దాడికన్నా ముందే పది కిలోల ఆర్డీయెక్స్ వచ్చి ఉన్నదని చెబుతున్నారు. ఇది చాలా సీరియస్ విషయం . అంటే దాడి జరిగిన తర్వాత కాదు దాడికన్నా ముందు వాళ్లు చేసినటువంటి చర్యలు నిరోధించడంలో, పసిగట్టడంలో నిఘా యంత్రాంగం విఫలమైంది . అది వాస్తవం. దాన్ని కంట్రోల్ చేయడానికి మనం చేయాల్సిన చర్యలు ఏమిటి అనేది పరిశీలించాల్సిన అవసరం ఉన్నది. ఈ యొక్క దాడులు ఇప్పుడు కొత్తవేం కాదు . బి.జె.పి అధికారంలో ఉన్నప్పుడు కూడా ఉగ్రవాదుల దాడులు జరిగాయి, ఇప్పుడు కూడా జరుగుతున్నాయి. దాడులు ఏంటి అని అడిగితే బి.జె.పి కాంగ్రెస్‌ను విమర్శించడం, కాంగ్రెస్ బి.జె.పిని విమర్శించడం, మీ రాజ్యంలో జరగలేదా అని వీళ్లు, మీ రాజ్యంలో జరుగుతున్నాయి అని వాళ్లు. అసలు ఉగ్రవాదుల దాడి అనేది చాలా ప్రమాదకరమైనది .

MR.CHAIRMAN:- Seetharamulu garu we have to pay our tributes and express our feelings.

శ్రీ చేరుపల్లి సీతారాములు: ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని వ్యవహారం రాజకీయం చేయడం కోసం ప్రయత్నం చేయడం అనేది కరెక్ట్ కాదు. ఇది మతాలకు పులమడం అనేది కరెక్ట్ కాదు. ఉదాహరణకు మన హేమంత్ కర్కరే గారు మాలేగావ్ సంఘటనల్లో అసలు నేరస్థులను పట్టుకోవడానికి చాలా చర్యలు తీసుకున్నాడు. అందుకు అభినందించాలి. కాని అట్లాంటి అధికారి మీద కూడా ఆరోపణలు చేయడం వంటి సంఘటనలు జరిగాయి. నిజాయితీగా పనులు చేసే అధికారులకు రక్షణ లేదు, గౌరవం లేదు. మరి ఆ విధంగా జరిగినప్పుడు ఇట్లాంటివి కంట్రోల్ చేయడం కూడా చాలా కష్టమైనటువంటి పని. అందుకని నాకున్నటువంటి అభిప్రాయం ఏమిటంటే నిజాయితీ కలిగినటువంటి అధికారులకు అధికార యంత్రాంగం

తగినటువంటి రక్షణను ఇవ్వాలి, గౌరవం ఇవ్వాలి. సాయుధమైనటువంటి పాత్ర వాళ్లు నిర్వహించాలి. భవిష్యత్తులో ఇట్లాంటివి జరుగకుండా కఠినమైనటువంటి చర్యలు తీసుకోవాల్సినటువంటి అవసరం ఉందని నేను భావిస్తున్నాను. గతంలో జరిగినటువంటి వాటి అన్నింటికంటే మన వీర జవానులకు మరియు వాళ్ల కుటుంబాలకు మనం అన్ని విధాలుగా సహకరించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉన్నది. అట్లాంటి వీరులకు అట్లాంటి కుటుంబాలకు సముచితమైన గౌరవం ఇవ్వవలసినటువంటి అవసరం ఉందని నేను భావిస్తూ చనిపోయిన కుటుంబాలకు, అమర జవానులకు నా సంతాపాన్ని అదే విధంగా నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను .

శ్రీ చుక్కా రామయ్య: అధ్యక్షా, మనం ఊహించలేనంత దాడి భారత దేశం యొక్క ప్రధాన పట్టణంలో జరగడం మొత్తం దేశాన్ని కదిలించింది. చాలా మంది దేశం అనైక్యం అవుతుందని అనుకుంటున్నారు. కాని ఈ సందర్భంలో ప్రజలు ఏదైతే ఐక్యత చూపించారో దానికి మనందరం కూడా జోహార్లు చెప్పుకోవలసిన అవసరం ఉంది. ఏ రాజకీయ పార్టీ కూడా విమర్శించలేదు. ప్రతి రాజకీయ పార్టీ కూడా పాలక వర్గానికి సపోర్టు చేయడానికి సిద్ధ పడింది. ప్రజలందరు కూడా ముందుకు వచ్చి ఐక్యంగా దీన్ని ఎదుర్కొన్నందుకు ఈ సందర్భం లోపట మనం అమర వీరులకు నివాళులు అర్పించవలసిన అవసరం ఉన్నది. ఇది చాలా గొప్ప విషయం. ఇదొక్కసారే కాదు భారత దేశంపైన ఏ దాడి జరిగినా కాని ప్రజలు మూకుమ్మడిగా ఒక్క త్రాటిపై వచ్చేసి దాన్ని ఎదుర్కోవడానికి సిద్ధపడ్డారంటే దేశం లోపల మనకు తెలియనటువంటి ఒక ఐక్యత దారం దీనిలో ఉన్నదని నేను మనవి చేసుకుంటున్నాను, అది మనం గుర్తించాలి. తర్వాత చనిపోయిన అమర వీరులందరికి మనం సంతాపం తెలియపరుస్తున్నాం. చాలా ఘోరమైన అన్యాయం జరిగింది. కాని ఇది జరగడానికి కారణం ఏమిటో అది కూడా మనం ఒకసారి ఆలోచించుకోవాలి .

మ. 12.00

ఆ ఘోరం ఎక్కడ జరిగింది, ఎందుకోసం జరుగుతున్నదనేది కూడా మనం ఆలోచించాల్సిన అవసరముందని నేను మనవి చేస్తున్నాను. ఈ విధంగా ప్రపంచం మొత్తానికి కూడా ఇది ఒక ప్రమాదంగా పరిణమించింది. ఇప్పటి వరకూ గ్లోబల్ వార్‌పై పోరాటాలు జరిగాయి. ఇప్పుడు క్రొత్త పోరాటాలు చేయవల్సిన అవసరమొచ్చింది. ఇది "ఫ్రీడమ్ ఫ్రం ఫియర్". ఇది మన యొక్క దేశంలోనే కాదు. ప్రపంచం మొత్తం మీద ప్రజలకు ఒక రకమైన క్రొత్త భయాందోళనలు కల్గుతున్నాయి. ఫ్రీడమ్ ఫియర్ కోసమై మనమందరం కూడా ఒక సామాజిక ఉద్యమం చేయవలసిన అవసరముందని, స్కూల్లో చదివే ప్రతి ఒక విద్యార్థి కూడా దీన్ని ఒక ఉద్యమంగా భావించి ప్రజల్లో వున్నటువంటి భయాందోళనలను తొలగించేందుకు, దేశంలో ఐక్యత తీసుకువచ్చేందుకు మనం ప్రయత్నం చేస్తే అదే మనం అర్పించే సరైన నివాళులని నేను అనుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఉగ్రవాదం అనేటటువంటిది రోజురోజుకు దేశంలో జరుగుతూనే వున్నది. ఇటీవల ముంబాయ్ నగరంలో ఉగ్రవాద చర్యలకు 183 మంది చనిపోవడమంటే, చాలా బాధకరమైనటువంటి విషయం. దానికి కారణం ఇంటెలిజెన్స్ వైఫల్యమే కారణమని చెప్పి భారత ప్రధాన మంత్రి గారు కూడా ఒప్పుకోవడం జరిగింది. గతంలో మన హైదరాబాదు నగరంలోని గోకుల్ చాట్, మక్కా మసీదు వద్ద బాంబు దాడులు జరిగినాయి, పేలని బాంబులు దొరకడం జరిగింది. ప్రజలు బజారుకెళ్లి తిరిగి ఇంటికి ఖచ్చితంగా వస్తారనేటటువంటి పరిస్థితి ఈరోజు దేశంలో లేదని చెప్పవచ్చు. దానిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి వున్నది. ప్రజలకు భద్రత కల్పించవలసినటువంటి అవసరం ప్రభుత్వంపై వుంది. ఇంటెలిజెన్స్ విభాగాన్ని పటిష్టపరచి, సిబ్బందిని పెంచాల్సిన అవసరం ఎంతైనా వున్నది. ఉగ్రవాదులు ఈరోజు స్టార్ హోటల్స్‌ను టార్గెట్‌గా పెట్టుకుని,

చేపల పడవలో ప్రయాణం చేసి రావడం జరిగింది. ఈ విషయంలో శ్రీ రతన్ టాటా లాంటి పెద్ద వాళ్లు చెప్పిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకుంటే, వారు చెప్పిన విధంగా, అంగీకరించిన విధంగా గతంలో స్టార్ హోటళ్లలో నిఘపై కఠినంగా చర్యలు చేపట్టేవారని, వాటిని ఈ మధ్యనే సడలించినారని చెప్పడం జరిగింది. ఇలాంటి దాడులు ఎందుకు జరుగుతున్నాయి, దీని వెనుక ఎవరి హస్తం వున్నదనే విషయాన్ని ఆలోచించి, ఉగ్రవాదుల మూలాన్ని కనుక్కొని, పరిశోదించి, వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా వున్నదని నేను మనవి చేస్తున్నాను. ఉగ్రవాదులు దాడులను ఇంత బహిరంగంగా, ధైర్యంగా వచ్చి జరిపారంటే, దాని వెనుక బలమైనటువంటి కారణాలు వున్నాయి. కాబట్టి దాడుల్లో చనిపోయినటువంటి మన రాష్ట్రానికి చెందిన ముగ్గురి కుటుంబాలకు, మహారాష్ట్ర రాష్ట్రం చేసే ఆర్థిక సహాయంతో నిమిత్తం లేకుండా మన ప్రభుత్వం కూడా ఒక్కొక్కరికి మూడు లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్టుగా పెద్దలు శ్రీ కె.రోశయ్య గారు చెప్పి ప్రకటించడం జరిగింది. దాడులను విజయవంతంగా అరికట్టిన మన రాష్ట్ర కమెండోలకు సంబంధించినటువంటి విషయంలో కూడా మరో 20 లక్షల రూపాయలను ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి. ఎందుకంటే వారు సాధారణమైన కుటుంబాల నుండి వచ్చిన వారని, అందులో వున్నటువంటి వారు తెలంగాణకు చెందిన వరంగల్, కరీంనగర్ జిల్లా వాసులని కాబట్టి ప్రభుత్వం వారిని ఆదుకోవాలని, అదే విధంగా ఈరోజు ఈనాడు దినపత్రికలో ఇంటర్వ్యూ ఇచ్చిన వ్యక్తి చెప్పినట్టుగా మొన్న ముంబాయిలో జరిగిన ఎదురుదాడుల్లో హెలికాప్టర్ నుండి నారీమన్ హౌస్‌పైకి దిగినటువంటి రెండవ వ్యక్తి మన రాష్ట్రానికి చెందినవాడినని, సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తినని, తెలివిగా ఆపరేషన్స్ నిర్వహించినట్టుగాను, ఆయన చెప్పిన విషయాలను బట్టి ధైర్య సాహసాలతో కూడుకొని వున్నాయి. అది మనకు గర్వకారణం. కాబట్టి చనిపోయినటువంటి వారి కుటుంబాలకు ధైర్యం ఇచ్చి ఏ విధంగా వారిని అన్ని విధాలుగా ఆర్థికంగా ఆదుకుంటున్న విధంగానే, అదే పద్ధతిలో ధైర్యంతో దేశం తరుపున పోరాడినటువంటి కమెండోల కుటుంబాలకు, పోలీసుల కుటుంబాలకు ఖచ్చితంగా మన రాష్ట్రానికి సంబంధించిన వారికి ప్రభుత్వం 20 లక్షల రూపాయలచొప్పున ఆర్థికంగా సహాయం చేసి, వారికి ఇంటి స్థలం ఇచ్చినట్లైతే వారికి మనోధైర్యాన్ని కల్గించిన వారమైతామని నేను మీ ద్వారా ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. ఏది ఏమైనా సరే ఉగ్రవాదాన్ని త్రిప్పికొట్టడానికి ఖచ్చితంగా అన్ని పార్టీలు కలిసికట్టుగా వుండి, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవలసిన అవసరముందని నేను మీద్వారా మనవి చేస్తున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI : Chairman Sir, To-day, we stand united to pay our condolences, in fact we must say our deepest condolences to those who have sacrificed their lives for the honor of our great nation and the innocent people who lost their lives in this attack. To-day I would like to mention in this House, in the recent there have been many attacks on our great nation. These attacks happened on Akshara Dam, Mecca Mashed and Parliament, the symbol of democracy. Why I am saying this here is that the terrorists do not have any religion. No religion will teach this type of acts, this type of ideology. On behalf of my M.I.M. Party. I condemn these acts of terrorism. Our nation must pay great honor and our deepest condolences to those who laid their lives for the defence of our country and to the people of our country.

Sir, for such Officers like Sri Hemant Karkare and others who have dedicated their lives , we should act now and honor them. We have seen the country stand united against such events. Everywhere, anywhere you go, our country is a mix of many religions and many languages. There are so many cultures and so much history attached to our country. We should uphold all these values and come together and unite as a nation to condemn these acts of terrorism.

To-day I pay rich tributes and condolences from my Party to the Officers who laid their lives in the line of the defense of our country.

Thank you for giving me this opportunity.

శ్రీ పాలడుగు వెంకట్రావు: అధ్యక్షా, ఈ విచారకరమైనటువంటి ఘటనలో నా తరుఫున, అమరవీరులైన జవానులు కానివ్వండి, అక్కడ చనిపోయినటువంటి విదేశీయులు కానివ్వండి, ఇంకా పౌరులు కానివ్వండి - అనేక రంగాల్లో వున్నటువంటి వారు అక్కడ చనిపోయినటువంటి మృతుల్లో వున్నారు - వారందరికి నేను శ్రద్ధాంజలి ఘటిస్తున్నాను. కానీ ఘటన జరిగిన ఆ మూడు రోజులు టి.వి.లో వెలువడిన విషయాలను చూసినప్పుడు రెండు, మూడు విషయాలు నాకు గుర్తుకు వచ్చినాయి. తమ ద్వారా పెద్దలు శ్రీ కె.రోశయ్య గారికి ముఖ్యంగా లేకపోతే కేంద్ర ప్రభుత్వానికి ఏరకంగానైనా ఈ సభ యొక్క ఆలోచనల్ని తీసుకువెళ్లాలని నాకు అనిపించింది. అందులో మొదటిది వీరోచితంగా పోరాడిన జవానులందరినీ మొత్తం భారత దేశంలో వున్నటువంటి నూట పదహేను కోట్ల మంది ప్రజలు ఆశీర్వదిస్తూ, జేజేలు పలుకుతున్నారు. కానీ మన రాజకీయ పక్షాలను మాత్రం సస్పీషియస్‌గా చూస్తున్నారు. మనం ఆ లెవెల్‌లో త్యాగాలకు, ఆ లెవెల్‌లో ఈ దేశాన్ని పరిపాలించడం లేదనే విషయం ప్రజల మనస్సులో బలంగా వుందనేది టి.వి. ఛానల్స్‌లో చూస్తున్నప్పుడు నాకు కనిపించింది. కాబట్టి అటువంటి విషయాల్లో ఎక్కువ బాధ్యత రాజకీయపక్షాల్లో వుంది, రాజకీయ నాయకుల్లో వుంది. ఈ దేశాన్ని కాపాడాలని అనుకునేకన్నా, ఎవరైతే ఈ దేశంలో వున్నటువంటి రాష్ట్రాల ముఖ్యమంత్రులే కావచ్చు, హోం మంత్రులు కావచ్చు, లేకపోతే ప్రధాన మంత్రే కావచ్చు ఎవరైనా సరే, ఏ రాజకీయ పక్షాలైనా సరే, ప్రజలందరూ కోరుకుంటారని, మన దగ్గర విలువలు పెరగాలి, ఈ దేశానికి సంబంధించినటువంటి అనేక రంగాల్లో ఫలానా విషయమని చెప్పలేంకానీ, ఈ విషయాలపై ప్రజల మనస్సు వుందనేది నాకు అర్థమవుతుంది. రెండవది మనం అన్ని చెబుతున్నాం. కానీ మొన్న టి.వి. ఛానల్‌లో చూస్తే ఎప్పుడో వున్నటువంటి సెకండ్ వరల్డ్ వారులో వున్నటువంటి తుపాకుల్ని ఇచ్చారు. కావల్సినటువంటి ఆయుధాలు అందుబాటులో లేవనే మాటలు వినిపించడం ఛానల్స్‌లో నేను చూడడం జరిగింది. దీన్ని బట్టి పూర్వం లాల్ బహదూర్ శాస్త్రి గారి కాలంలో అనుకుంటాను కొంత టాక్స్ చేయడం జరిగింది. మొత్తం ప్రజలందరి మీద కొంత పన్ను విధించారు. అట్లాంటి అవసరం ఇప్పుడు నాకు కనబడుతుంది. ఈ భారత దేశాన్ని మనం రక్షించుకోవాలంటే ఆ భారాన్ని కొంత మనం భరించాల్సిన అవసరం వుంది. దీనికేదైనా ఆలోచించాల్సిందిగా పెద్దలు శ్రీ కె.రోశయ్య గారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను, ఏమిటంటే కేంద్ర ప్రభుత్వానికి ఏదైనా సలహా ఇచ్చి ఎవరిపైన ఏ విధంగా వేస్తారనేటటువంటి విషయం నాకు తెలియదు కానీ, మనకు వున్నటువంటి, బడ్జెటులో వచ్చేటటువంటి ధనం మన దేశాన్ని కాపాడుకోవడానికి సరిపోయేటటువంటిది కాదు. పెద్ద, పెద్ద దేశాలే కాపాడుకోలేనటువంటి పరిస్థితుల్లో, రష్యా, అమెరికా లాంటి దేశాలే కానివ్వండి, మనలో ఇంకా పెరగాల్సినటువంటి త్యాగం అని నేను అనను, మనం పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది కాబట్టి ఈ విషయాన్ని ఎక్కడైనా పెద్దలతో మాట్లాడుకుని కంజూమర్స్ ట్యాక్స్, సెక్యూరిటి ట్యాక్స్ లాంటిది ఏదైనా ట్యాక్సును గురించి కేంద్ర ప్రభుత్వానికి ఇరవై, ముప్పై వేల కోట్ల రూపాయలను వారికి అందించే పరిస్థితి వుంటే ఈ దేశంలో భద్రతకు, ఆర్మీకి కావల్సినటువంటి సపోర్టు ఇవ్వడానికి అవకాశమంటుందని నేను ఈ సందర్భంగా మీ ద్వారా సభకు మనవి చేస్తున్నాను.

మ.12.10

ఇంకొకటి మనవి చేసేది, అనేక సార్లు ఇక్కడ నుండి పాకిస్తాన్‌కు డెలిగేషన్సు వెళ్లాయి. జర్నలిస్టులు, అనేక వర్గాల వారు చాలామంది వెళ్లారు ఈ పది సంవత్సరాలలో. వాజ్‌పేయి గారు బస్సులు పంపించారు. వారు గాని, ఇప్పుడున్న ప్రధాన మంత్రి గాని, పాకిస్తాన్ ప్రజలతో సఖ్యత పెంపొందింపజేయడానికి అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ చేసిన దాడులు పాకిస్తాన్ ప్రజలు చేసినవి కావు. ప్రభుత్వాలు తాము బ్రతకడం కోసం చేసినవి. అప్పటి

యాహ్యాఖాన్ గాని, తర్వాత భుట్టో గాని వాళ్ల ప్రభుత్వాలు బ్రతకడం కోసం మన మీద ఒక ఫీలింగు పెట్టి, మన మీద దాడికి పురిగొల్పడం జరిగింది. మనం చేసిన యుద్ధాలు లేవు. మొన్న కార్గిల్ నుంచి యుద్ధాలన్నీ వారు తీసుకువచ్చినవే. ఈ ఐఎస్ఐ గాని, ఇవన్నీ గవర్నమెంటుని అంటున్నాం. అక్కడున్న ప్రజలను అనడం లేదు. ఇక్కడున్న 'రా' గాని, 'ఐఎస్ఐ' గాని, మనం నిఘా అంటున్నాం.

అయితే ప్రతిసారీ నిఘా నిఘా అని అంటూ వుంటే దాని వల్ల ఓ ప్రమాదం కూడా ఉంది. నిఘా అంటూ మనం ఎన్ని లక్షల మందిని ఈ దేశంలో కాపలా కాసే పరిస్థితి ఉంది? ఎవరినో తప్పు పట్టే దాని కన్నా మనం ఇక్కడ నిఘాని ఏ రకంగా పెంచుకోగలము? ఎంత ఖర్చు పెట్టాలి? ఎఫ్‌బిఐ ఉన్న చోటే అమెరికాలో వారు రక్షించుకోలేకపోయారు. కాబట్టి దీనిని మనం ముందుకు తీసుకువెళ్లాలని మనవి చేస్తున్నాను.

పాకిస్తాన్ ఏర్పడేటప్పుడు మహాత్మా గాంధీ గారు క్లియర్‌గా చెప్పారు. అశాశ్వతమైన రాజకీయ ప్రయోజనాల కోసం మీరు శాశ్వత మైన అశాంతిని కోరుకుంటున్నారని చెప్పారు. సుమారు ఒక నెలరోజులలో, పాకిస్తాన్ ఇండియా ఏర్పడటానికి పది లక్షల మందిని మారణ హోమంలో పోగొట్టుకుని, శ్మశాన భూమిగా మార్చుకున్నాం. అవి చిన్న సంఘటనలు కావు. ఈ రోజు కూడా శాంతి కావాలనే మాట లేకపోతే, ఇది ఎల్లకాలం జరిగే పరిస్థితి ఉంది. ఈ మతోన్మాదులు ఎవరైతే ఉన్నారో, జిహాదీ అని చెప్పే వారెవరైతే ఉన్నారో, వారికి మన జానీ గారు చెప్పినట్లు, ఖురాన్ మీద నమ్మకం ఉందని నేను అనుకోవడం లేదు.

మన చుట్టూ ఉన్న దేశాలలో మనం పెద్ద వారిగా ఉన్నపుడు మనకుండే ఇబ్బందులు మనకున్నాయి. దీనిని మనం రాజకీయంగా పరిష్కరించుకోవాలి. ఈ రోజు మనం చూపించిన చొరవ, మన రోశయ్య గారు చెప్పినట్లు, వారు ఒక పెద్ద మాట అన్నారు, మనం ఎంత ప్రశాంతంగా ఉన్నామని అన్నారు. ప్రశాంతంగా ఉండి తీరాల్సిన అవసరం ఉంది. దీనిని సాధించుకోవలసిన విషయం. అది పెద్ద మాటగా తీసుకుని నేను మనవి చేస్తున్నాను.

ఎకనామిక్ సిటీగా మనం ముంబయిని చూడటం కాదు. మొత్తం ఎకనామిక్ ఫ్యాక్టర్, యూనిటీ రెండింటినీ చూసుకోవలసిన పరిస్థితి. దీనిలో మనం పొలిటికల్ ఇంట్రెస్టు గాని, ఇంకోదానిని కూడా చూడకూడదు. టెర్రరిజానికి, విప్లవానికి సంబంధం లేదు. ఇక్కడ అది అసబద్ధమేమో. టెర్రరిజం ద్వారా ప్రభుత్వాలను మార్చుకోవాలని, ప్రభుత్వాలను తెచ్చుకోవాలని ఒక కొత్త ధోరణి ఈ 15-20 సంవత్సరాలలో ఎక్కువైంది. ఇది సరైన ధోరణి కాదు. ముఖ్యంగా భారతదేశం ఒకే యూనిటీ గా, మిత్రులు చెప్పినట్లు, ఒక మనిషిగానే ఎదగవలసిన అవసరం ఉంది. మనం సాలిడారిటీతో ఒక మాట మీదనే ఉన్నాం. ఏ కులమైనా, జాతి అయినా, మతమైనా ఒకే మాట మీద ఉన్నామన్న సంగతి ప్రపంచానికి చెప్పాల్సిన అవసరం ఉంది. ఆ విధంగా చెబుతూ, మృతవీరులకు నా ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. రెడ్డప్ప రెడ్డి : అధ్యక్షా, ఉగ్రవాద దాడుల్లో మరణించిన కీలకమైన వ్యక్తులలో ఒకరైన హేమంత్ కర్కరే గారు నా బ్యాచ్‌మేట్. అందుకనే ప్రత్యేకంగా నేను తమర్ని కోరి, రెండు మాటలు చెప్పాలనుకుంటున్నాను. 1982-83 సంవత్సరంలో మేమిద్దరం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమీలో ట్రైనింగ్ పొందాము. మొదటి రెండు మూడు నెలల్లోనే ఆయన ఒక అవుట్‌స్టాండింగ్ ప్రొబేషనర్‌గా పేరు తెచ్చుకుని, 12 మాసాలలో ట్రైనింగ్ పూర్తయ్యేలోగా అవుట్‌స్టాండింగ్ అవార్డులన్నీ పొంది, బెస్ట్ ప్రొబేషనర్‌గా మన్ననలు పొందేరు. కమిట్‌మెంట్ అన్నది ట్రైనింగ్‌లోనే తెలిసిపోతుంది. ఏ ప్రొబేషనర్‌లో ఆ కమిట్‌మెంటు ఉందీ, ఎవరిలో ఆ దేశభక్తి ఉన్నదీ

అన్నది. ట్రైనింగ్ అయిన తర్వాత మహారాష్ట్రకు వెళ్లి, తర్వాత అనేక కీలకమైన పదవులలో పని చేసి, సమర్థవంతమైన పోలీసు ఆఫీసరుగా పేరు పొంది, కేంద్ర ప్రభుత్వ ఎలైడ్ పోలీస్ ఆర్గనైజేషన్‌కు డెప్యుటేషన్ మీద వెళ్లి, తిరిగి వచ్చి, ఆయన రిక్వెస్టు మీదనే ఎ.టి.ఎస్. చీఫ్‌గా పదవి పొందడం జరిగింది. ఆయనలో ఉన్న కమిట్‌మెంటు, దేశభక్తి ఈ రోజు భారతదేశంలో ఉన్న యువతకు ఒక ఇన్‌స్పిరేషన్. నాకే చాలా ఎస్ఎంఎస్‌లు వచ్చాయి, గ్రామాల నుంచి. Hemanth Karkare is our hero అని. వాళ్లు చేసిన త్యాగం తప్పకుండా ఎంతోమంది యువకులకు, ఇంకా పోలీసు ఫోర్సులో ఉండే అధికారులకు ఎగ్జాంపుల్ అయింది. ఆయనతోబాటు ప్రాణత్యాగం చేసిన మిలిటరీ, పోలీసు అధికారులు అందరూ కూడా safety and security of our country is first అని, మన సేఫ్టీ, సెక్యూరిటీ అనేవి తర్వాత అనే విధంగా ప్రవర్తించి, తీవ్రవాదం ఎక్కడుంటే అక్కడకు, ఇంపల్సివ్‌గా వెళ్లి వాళ్ల ప్రాణాలు త్యాగం చేశారు.

అలాగే పత్రికలలో చూశాము. చనిపోయిన మేజర్ ఉన్నికృష్ణన్ యువకుడు. దేశం నుంచి వచ్చిన స్పందన ఏమిటంటే, ఈ తీవ్రవాదం దేశాన్ని ఏమీ చేయలేదని ఐక్యత చూపించారు. ఆయన అంత్యక్రియలు జరుగుతూ వుంటే, బెంగళూరు ఏర్‌పోర్టులో వారందరూ, టీవీల దగ్గర కూర్చుని దానిని చూడటమే ఇందుకు నిదర్శనం. తీవ్రవాదులు వాళ్ల పాపులారిటీ కోసం, మరియు భారతదేశంలో సేఫ్టీ లేదని ప్రదర్శించడం కోసం ఆ విధంగా పాల్పడితే, ఈ రోజు వంద కోట్ల మంది ప్రజలు అది సాధ్యం కాదని, మేమంతా ఒకటేనని, రాజకీయాలు పక్కన పెట్టి, వారు చూపించిన ఐక్యతే ఇందుకు నిదర్శనం.

ఈ రోజు మనం మన ప్రసంగాలలో చూపిన దేశభక్తి, నిజ జీవితంలో ప్రజాప్రతినిధులుగా యాక్షన్‌గా ట్రాన్స్‌లేట్ చేస్తే, తప్పకుండా ఈ తీవ్రవాదం అనేది చిన్న సమస్య అవుతుంది. ప్రతిఒక్కరమూ మనం ప్రజాప్రతినిధులుగా ఎఫిషియెన్సీ ప్రొఫెషనలిజం కానిస్టేబుల్ నుంచి డి.జి. వరకూ ఎంకరేజ్ చేస్తూ పోతే మనం వేరే దేశాలలో తీవ్రవాదంపై సైతం పోరాడే విధంగా ప్రజలు ఎగ్జాంపుల్‌గా, ఆదర్శంగా తయారవుతారని ఆశిస్తూ, పెద్దలు రోశయ్య గారు ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. శ్రీనివాసులు : అధ్యక్షా, ఈ రోజు ఉగ్రవాదుల చర్య వల్ల 183 మంది చనిపోయారు. ముఖ్యంగా ఈ యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్ లీడర్ కెప్టెన్ అయిన హేమంత్ కర్కరే నాకు చాలా పరిచయం. నేను ఢిల్లీలో స్పెషల్ డైరెక్టర్ ఇంటెలిజెన్స్ బ్యూరోగా ఉన్నపుడు వారు 'రా'లో ఉండేవారు. అప్పుడప్పుడు వస్తూ పోతూ వుండేవారు.

మ. 12.20

ఆయన బొంబాయికి వాపస్ వచ్చినపుడు నేను రిటైర్ అయిన తరువాత ఫోన్ చేసి ఎలా ఉన్నారని పరామర్శించడం జరిగింది. ఆయన చాలా సౌమ్యుడు. ఆయన ముఖం చూస్తే చాలా ప్రశాంతముగా ఉంటుంది. మనిషి చాలా గట్టివాడు. ఏదైనా నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటాడు. In Delhi, nearly 1500 to 2000 Security Personnel were deputed to address the security concerns of Politians and other VIPs. He (Hemanth Karkare) used to ask me; "Sir, such a huge number of security personnel are necessary to protect all these people?" I told him "We are already planning them to reduce to 400, so, further reduction is not possible". In fact, that 400 figure was not worked out and 2000 remained the same.

Sir, with regard to Unni Krishnan, he was a youngster. He often used to meet me in my Chambers to seek advice. He sought my advice on joining either defence or police force. I told him, "I do not know as to what lies in your mind. But if you join the defence force, you have difficulty once in a life time, because you have to fight the enemy once in a life time. But if you are in police, you have to face difficulties every day. The thing is, in defence, you will die one day and in police you will die every day". Then he told me, "I will join the army". He was a promising youngster. I was so much impressed by his character.

Sir, the other day when I heard about his sacrifice in TV, I virtually wept for him. Such a promising youngster with a great future had laid down his life for the honour and dignity of the country. I humbly salute this youngster for his great sacridice. I also humbly salute all those security personnel who have laid down their lives and also the innocent people who were made victims of this unmindful act.

Sir, through this august House, I would also like to request the people one thing. "Kindly don't blame the intelligent agencies all the time". Sir, I myself was an intelligent officer for 17 long years. At times, these people cannot defend themselves. Sir, first we have to do our basics properly. Everybody interferes with their functioning. Local politician interferes, the Government of the day interferes, concerned Minister interferes, District Collector, RDO... everybody interferes in their day-to-day functioning. This is an area on which we have to work out seriously and allow our security forces to carry out their task in a free atmosphere.

With regard to the recent incident, everybody says that the police and intelligence agencies have failed. Yes, there may be some failure. But you can't blame them for the entire thing. It could be known by following the statement made by none other than a person like Ratan Tata, who conceded that the hotel management was alerted in advance about this unfortunate happening. He told that the terrorists might have entered through the backdoor. I do not know what is meant by that. Therefore, it is not an easy thing to get informed about each every thing. On November 18, Advance information was given to armed forces, especially Navy saying that there can be a sea-route intrusion by the terrorists. But ii was not specific about this incedent.

Sir, I do not want to involve myself into a debate on this issue. I am also associated with police for a long time and I know the difficulties involved in the profession. The fact remains that we should not blame all the time the intelligence agencies. Some faction feud takes place; we are blaming the intelligence agencies. If any law and order problem crops

up, then also we are blaming our intelligent agencies. As a matter of fact, we are blaming our intelligence agencies for every thing. Sir, it is not a correct thing to do.

Sir, at this hour of peril, it is not proper on our part to think as to who is responsible for this and who is facing the music etc. Sir, the incident which happened on the other day struck me so much. The wife of Mr. Hemanth Karkare had refused to accept the financial help offered by the Mr. Modi. I am taking this opportunity to salute the families of the security personnel who laid down their lives for the honour of the country. The people who are coming forward to extend their help have criticized time and gain Mr. Karkare for being partisan in his inquiry. We are all proud of Mrs. Karkare for refusing to accept any sort of financial help from such people.

Sir, this incident reminds us of the fact that we have in our midst officers of great integrity and it is our bounden duty to encourage them and we as a political institution should think as to how best we can make our police force and intelligence a little more competent.

Sir, I whole heartedly welcome the Condolence Motion moved by the Hon'ble Chief Minister and extend my full support to it.

Sir, I thank you for giving me this opportunity.

MR. CHAIRMAN: Members have very well expressed their concerns and feelings wiith regard to the unfortunate incident and extended their sympathies to the bereaved families. Now, as a mark of respect to the departed souls the House will stand and observe silence for two minutes.

(All Members then stood on their legs and observed silence for two minutes as a mark of respect to the departepd souls)

Now, the House is adjourned to meet again at 10-00 am tomorrow.

(The House then adjourned at at 12-27 PM to meet again at 10-00 AM on Tuesday, the 02nd of December, 2008)